జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 21 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 74 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: పంచమి - 08:29:44 వరకు నక్షత్రంపుష్యమి - 26:50:35 వరకు కరణంబాలవ - 08:29:44 వరకు, కౌలవ - 19:23:33 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 10:58:26 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

**వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ**

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి

మిగతా1 2లో..

## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే

**ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు సుప్రీం హెచ్చరిక**

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు

మిగతా 2లో..




భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే నెలలో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని, ఫ్యూచర్ సిటీలో 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# జిల్లాలకూ ఐటీ విస్తరణ

- 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ ,

మిగతా 2లో..

## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

**అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన**

**పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని..

మిగతా 12లో..

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

**కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకునేలా చూడా**

**దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్,మే20(ప్రజాజ్యోతి): తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలోప్రజలంతా అప్రమత్తంగా ఉండాలనిముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

మిగతా 12లో..




## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

**యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం**

వాషింగ్టన్,మే20(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి

మిగతా 2లో..

## సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

- న్యూఢిల్లీ వేదికగా జరగనున్న సమావేశాలు
- పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం

న్యూఢిల్లీ,మే20(ప్రజాజ్యోతి): భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో

మిగతా 12లో..




# గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో భేటీ

న్యూఢిల్లీ,మే 20: బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో

మిగతా 2లో..





# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు

**సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం**

**నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి**

న్యూఢిల్లీ,మే 20: విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ. 5వేల కోట్ల ప్రత్యేక సాయం,

మిగతా 12లో..



# నేటినుంచి సరస్వతీ అంత్య పుష్కరాలు

- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్
- తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం
- ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మే 20(ప్రజాజ్యోతి): సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు.

మిగతా 2లో..

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

**కోనేరులో పడి ముగ్గురు చిన్నారులు మృతి**

జగిత్యాల,మే20(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## ట్రంప్ అధికారాలకు కత్తెర

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగుతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్రానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమినియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిగ్÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.



# జిల్లాలకూ ఐటీ విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు.

ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేందప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్టాల్లో్ర అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ÷ూక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వెంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

మొదటిపేజీ తరువాయి..

సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

మొదటిపేజీ తరువాయి..

మృతిచెందిన చిన్నారులను మన్వీత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్వీత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

మొదటిపేజీ తరువాయి..

ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమొక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమొక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమొక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

## నేటినుంచి సరస్వతీ అంత్య పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500



ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామిజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

# మిల్లర్లు ధాన్యం వేగంగా అన్‌లోడ్ చేయాలి

- ధాన్యంలో కోతలు విధిస్తే చర్యలు : కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు, మే 20 (ప్రజాజ్యోతి): రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువసేపు నిరీక్షింప చేయకుండా వేగంగా అన్‌లోడ్ చేసుకోవాలని, ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం పెబ్బేరు మండలంలోని సాయి గోపాల ఇండస్ట్రీస్‌తో పాటు పాతపల్లి ఐకేపీ,



చెలిమిల మెప్మా వరి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు ట్రక్ షీట్లను వెంటనే పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని సూచించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తై రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఆలస్యం చేయకుండా తూకం చేసి లోడ్ చేయాలని, ధాన్యాన్ని శుభ్రపరిచి తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. లారీల కొరతపై రైతులు ఫిర్యాదు చేయగా అదనపు లారీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాల నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, ఎంపీడీవో ప్రవీణ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బాలయ్య కుటుంబానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పరామర్శ

మహబూబ్‌నగర్, మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని ఎదిర వాస్తవ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు చిన్న మల్లేష్ గారి తండ్రి సిందం బాలయ్య (75)



ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శివశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాని, విజయ్‌తో పాటు ఇతర స్థానిక పెద్దలు పాల్గొన్నారు. బాలయ్య గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.

నారాయణపేట ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్టొరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల చదువు, ఎదుగుదల ఎక్కడా అగవద్దన్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి





416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెక్టోరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరికరాలు పంపించినట్లు తెలిపారు. దివ్యాంగులకు చదువు లో అనేక రకాల ప్రాధాన్యత ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలు మినహాయించిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థులు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. 23 మంది లో ఒక విద్యార్థి అత్యధికంగా 416 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి సమాజానికి స్ఫూర్తి

- సురవరం 130వ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మే 20 (ప్రజాజ్యోతి): తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాప్‌రెడ్డి 130వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. బుధవారం తన స్వగృహంలో సాహితీవేత్తలతో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. సురవరం ప్రతాప్‌రెడ్డి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవిత చరిత్రను ప్రజలకు విస్తృతంగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాహితీవేత్తగా, న్యాయవాదిగా, జర్నలిస్టుగా, మేధావిగా సమాజంపై చెరగని ముద్ర వేసిన మహానుభావుడు సురవరం అని కొనియాడారు. తన రచనల ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సురవరం ప్రతాప్‌రెడ్డి సామాజిక రుగ్మతలకు ఎదురొడ్డి నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల కోసం పోరాడిన అపర మేధావిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గోల్కొండ పత్రికను స్థాపించి జర్నలిజానికి ఆదర్శప్రాయుడిగా నిలిచిన సురవరం జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. సురవరం ప్రతాప్‌రెడ్డి స్మారకార్థం గ్రంథాలయం, సురవరం పార్కులో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని నిరంజన్‌రెడ్డి తెలిపారు. జయంతి ఉత్సవాల్లో సురవరం జీవితంపై పరిశోధనలు



చేసిన గన్నమరాజు గిరిజా మనోహర్‌బాబు, సాగునీటి రంగ నిపుణుడు శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఉద్యమకారుడు వి. ప్రకాశ్ పాల్గొంటారని చెప్పారు. సాహితీవేత్తలు, విద్యావేత్తలు, ప్రజా సమస్యలపై చైతన్యం కలిగిన విజ్ఞులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్‌తో పాటు సాహితీవేత్తలు వీరయ్య, బలరామ్, బైరోజు చంద్రశేఖర్, కిరణ్, తిరుమలేశ్, జోహెబ్ హుస్సేన్, కుమార్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌ను ఆక్సిడెంట్ ఫ్రీ జోన్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల



నివారణకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ సమీక్షా సమావేశంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. పట్టణంలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రత కోసం వచ్చే ఆరు నెలల్లో మహబూబ్‌నగర్ నగరాన్ని 750 సీసీ కెమెరాలతో కవర్ చేయాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఎస్డీఎఫ్, ముడా, మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు ఆదేశించిన ఆయన, తల్లిదండ్రుల బాధ్యతను కూడా నిర్ధారించే చర్యలు చేపట్టాలని సూచించారు. నగర పరిసర హైవేలు, బైపాస్ రోడ్లపై స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి అతివేగాన్ని నియంత్రించనున్నట్లు చెప్పారు. రోడ్ సేఫ్టీ అంశాలపై సమన్వయం కోసం ప్రత్యేక కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలో జిల్లా ఎస్పీ, మేయర్, డిప్యూటీ మేయర్, ముడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తదితరులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి నెల సమావేశమై రోడ్ సేఫ్టీ పరిస్థితులను సమీక్షించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమయ పరిమితి దాటి బార్ షాపులు, హోటళ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కోసం ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. ఫుట్‌పాత్‌లపై జీవనం సాగించే వారు రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. "మహబూబ్‌నగర్‌ను భద్రమైన, సురక్షితమైన పట్టణంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. రోడ్డు ప్రమాదాలు తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, నగర మేయర్ గుమ్మాల మమత , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డితో పాటు పోలీస్, మున్సిపల్, ట్రాఫిక్, రోడ్డు రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి మరింత పని కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్,మహిళా స్వయం సహాయక సంఘాలు,నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్‌బీఎస్) తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్,సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉపాధి హామీ పనులు వేగవంతం కావడానికి అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కూలీలు పూర్తి స్థాయిలో పని దినాలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, చేయూత పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.దివ్యాంగులకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన గుర్తింపును కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూడీఐడీ (యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటీ) కార్డులను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలు ఉదయం 7 గంటలలోపే పనిస్థలాలకు చేరుకుని విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాలు,ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు,మహిళా సంఘాల






భవనాలు తదితర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ "జల్ సంచయి జన్ భాగీదారి" పురస్కారాలను జిల్లా సాధించేలా అధికారులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్ర,జాతీయ స్థాయిలో మెరుగైన స్థానంలో నిలపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం,ఏపీడీ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ప్రత్యేక కోర్టు తీర్పు

మహబూబ్‌నగర్, మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా బాలసదన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో పోక్సో ప్రత్యేక కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కేసు వివరాల ప్రకారం, కోయిలకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మున్నూరు లక్ష్మయ్య అలియాస్ లక్ష్మయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా విధులు నిర్వహిస్తూ, విధుల నిమిత్తం మహబూబ్‌నగర్ బాలసదన్‌కు వచ్చిన సమయంలో మైనర్ బాలికను బెదిరించి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. బాధిత బాలిక జరిగిన విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేయడంతో 2024 మార్చి 17న మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు బాధితురాలి వాంగ్మూలాలు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాలు తదితర సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తమన్ రాజరాజేశ్వరి నిందితుడిని దోషిగా తేల్చి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన మహబూబ్‌నగర్ రూరల్ ఎస్సై విజయ్ కుమార్, సీఐ గాంధీనాయక్, పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. జాన్, కోర్టు లైజన్ అధికారి ఏఎస్ఐ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ అధికారులు కృష్ణ, రహీం, శంకర్, అశోక్ రెడ్డి తదితర



పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు.

# ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఆయా ఆయకట్టులకు సాగునీరు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.జవహర్ నెట్టెంపాడు,తుమ్మిళ్ల,గట్టు ఎత్తిపోతల పథకాల పరిధిలో చేపడుతున్న భూసేకరణ,ఆర్ అండ్ ఆర్ (రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) అంశాలపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు నీటిపారుదల,రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించిన అవార్డులు పూర్తయిన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించి, పునరావాస చర్యలను చేపట్టాలని సూచించారు.నెట్టెంపాడు



ప్రాజెక్టులో భాగంగా కొనసాగుతున్న వివిధ పనులను గుత్తేదారులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభమై 20 సంవత్సరాలు గడిచినా కొన్ని ప్యాకేజీల్లో భూసేకరణ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని అన్నారు.ఈ విషయంలో సంబంధిత అధికారుల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు.భూసేకరణపై రైతుల నుంచి అభ్యంతరాలు వచ్చిన సందర్భాల్లో ప్రాజెక్టుల అవసరం, ప్రభుత్వ ప్రయోజనాలను అధికారులు రైతులకు వివరించి వారిని ఒప్పించాలని సూచించారు.నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న 99 ప్యాకేజీ పనులను సకాలంలో పూర్తి చేసి సంబంధిత ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు,నీటిపారుదల శాఖ ఎస్ఈ రహీముద్దీన్,సర్వే ఏడీ నూకరాజు,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,నీటిపారుదల శాఖ ఇంజనీర్లు,ఆయా మండలాల తహసీల్దార్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి : రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్

- చేయూత పింఛన్ల పంపిణీ పారదర్శకంగా జరగాలని ఆదేశం

మహబూబ్‌నగర్, మే 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మరియు చేయూత పింఛన్ల అమలుపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య రంగరాజన్ జిల్లాల కలెక్టర్లు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి కార్మిక కుటుంబానికి పని దినాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, పచ్చదనం పెంపు, చెక్‌డ్యామ్‌లు, కాలువల శుభ్రత వంటి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా కూలీల వేతనాల చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరిగేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. చేయూత పింఛన్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా పింఛన్లు సక్రమంగా, పారదర్శకంగా



అందేలా జిల్లా స్థాయిలో పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల్లో గ్రామ సంఘం (వీఓ) భవనాల నిర్మాణంలో 83 శాతం గ్రౌండింగ్ సాధించడంపై సెర్ప్ సీఈఓ అడిగిన ప్రశ్నకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మార్చి నెలలో గ్రామ సంఘ భవనాల నిర్మాణాన్ని మిషన్ మోడ్‌లో ప్రారంభించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల కోసం జిల్లాలో మొత్తం 269 గ్రామ సంఘ భవనాలను విజయవంతంగా గ్రౌండింగ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన పనుల విషయంలో వేతన, మెటీరియల్ కంపోనెంట్ పురోగతిని నిత్యం సమీక్షిస్తూ, ఎన్ని పనులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయి, ఎన్ని బేస్‌మెంట్ స్థాయికి చేరుకున్నాయనే అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామనీ చెప్పారు. నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో పనిచేయడం వల్లే 83 శాతం గ్రౌండింగ్ సాధించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ ఇంచార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న.. హౌసెస్ సెన్సెస్

నాగర్ కర్నూల్ మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో చేపట్టిన ఇళ్ల గణన సర్వేను బుధవారం అచ్చంపేట తాసిల్దార్ సైదులు లక్ష్మాపూర్ చెంచుగూడెంలో జరుగుతున్న గణన వద్ద సందర్శించి, ఎ న్యూమరేటర్లకు సూచనలతో పాటు పలు సలహాలు ఇచ్చారు.



ఈ సందర్భంగా తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి, ఇండ్ల గణనకు సహకరించి, పూర్తి వివరాలు తెలియపరచాలని ప్రజలకు ఆయన కోరారు. తాసిల్దార్ వెంబడి సూపర్వైజర్ శివ, శ్రీనివాస్, ఎన్యూ మారేటర్ లు, శ్రీలత వెంకటేష్, కార్యాలయ సిబ్బంది జుబేర్ తదితరులు పాల్గొన్నారు

## చరిత్ర, వారసత్వ సంపదను కాపాడాలి

- పర్యాటక ప్రాంతాల, చారిత్రాత్మక కట్టడాల ప్రాధాన్యత భావితరాలకు అందించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, మే 20 (ప్రజాజ్యోతి) :** చారిత్రక సంపద, సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" నేపథ్యంలోబుధవారం హెరిటేజ్ వాక్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామ చౌరస్తా నుండి అతి పురాతనమైన ఆలయం శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయం వరకు హెరిటేజ్ వాక్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్నమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని భావి తరాలకు తెలియజేయాలన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతాల ఉనికి భావితరాలకు అందించాలని, జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను యువత, పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం శ్రీరాముడి వీరత్వానికి ప్రతీతిగా రెండో భద్రాద్రిగా పేరొందిన ఈ దేవాలయానికి కలెక్టర్ దర్శనానికి వెళ్లగా ఆలయ పూజారులు వేద మంత్రాలతో కలెక్టర్ కి స్వాగతం పలికారు. స్వామి వారి దివ్య దర్శనం అనంతరం పూజారులు కలెక్టర్ కి వేద ఆశీర్వచనం ఇచ్చారు. చివరగా టూరిజం గైడ్‌కి సంబంధించిన పోస్టర్‌ని కలెక్టర్, అధికారులు, ఆలయ చైర్మన్, పూజారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి నర్సింహా రావు, ఎంపీడీఓ, జిసిడిఓ, సర్పంచ్, ఆలయ చైర్మన్, ఈఓ, గ్రామస్తులు, టిఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరం

- వేముల సాంబయ్య గౌడ్, రమేష్





**నర్సంపేట మే 20 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 29వ డివిజన్లో అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులు నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్,గిరగాని,రమేష్,అందజేయడం జరిగింది. సుందరగిరి మల్లయ్య 13500 దొమ్మటి ఉపేంద్ర 17వేల రూపాయలు, తొమ్మిదవ డివిజన్లోని గొడిశాల శివ,కు 70,000 చెక్కులను అందచేయడం జరిగింది ఈ సందర్భంగా,డివిజన్ అధ్యక్షులు గిరగని రమేష్,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి గాని కల్యాణ లక్ష్మి గాని ఆపదలోన వారిని ఆదుకోవడానికి వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పిన్నింటి కిరణ్, ముత్యాల వీరస్వామి ఆకుల శ్రీనివాస్ రఘువీర్ నవీన్ శివ వెంకటేశ్వర్లు ఐలయ్య ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ 29వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ జిజుల కార్తీక్ గౌడ సంఘం పెద్దలు దొమ్మటి కుమారస్వామి గౌడ్ వార్డు నాయకులు పాల్గొన్నారు

## యువతే భవిష్యత్‌కు దారిదీపం

- అడిషనల్ కలెక్టర్ రవి
- యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ ఘన నిర్వహణలో పెయింటింగ్ పోటీల్లో యువత




**హనుమకొండ మే 20 (ప్రజా జ్యోతి) :** యువతే భవిష్యత్‌కు దారిదీపమని హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండ యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో "యూత్ లీడర్‌షిప్ సమ్మిట్ -- లీడ్ విత్ విజన్, ఇన్‌స్పైర్ ది ఫ్యూచర్" కార్యక్రమాన్ని హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రవి హాజరై మాట్లాడారు.యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. యువత లక్ష్యసాధన దిశగా కృషి చేస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న యువజన కార్యక్రమాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. యువజన సమస్యలు, సామాజిక అంశాలపై యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, పెయింటింగ్ పోటీల్లో సృజనాత్మకతను చాటారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతలు మండల పరశురాములు, గంగోజుల నరేష్, ఆకులపల్లి మధు హాజరై యువతకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు. లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి యువకుడు సమాజానికి ఆదర్శంగా నిలవగలడని వారు పేర్కొన్నారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మల్లయ్య హాజరై ప్రభుత్వ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కల్చర్ ప్రోగ్రామ్స్ అహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్, హనుమకొండ ఇంచార్జి నయీమ్, డిఎస్ఏ కోచ్ లు, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ స్టాఫ్, మహిళలు, యువకులు, విద్యార్థులు, సిబ్బంది, యువజనులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ట్రాక్టర్లు,జెసిబిలు,ట్రాలీలు చెడిపోయాయనే కుంటి సాకులతో ఎక్కడి చెత్త అక్కడే

కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్



**నర్సంపేట మే 20 (ప్రజ జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు రిపేరుకు వచ్చినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ మండిపడ్డారు. ట్రాక్టర్లు, జెసిబిలు, ట్రాలీలు చెడిపోయాయనే కుంటిసాకులు చెప్తూ వారానికి ఒకసారి మాత్రమే చెత్తను సేకరిస్తున్నా రని ధ్వజమెత్తారు. నూతన పాలకవర్గం రాగానే వార్డుల ట్రాలీ డ్రైవర్లను మార్చి ఏదో పెద్ద మార్పు చేస్తున్నట్లు హడావుడి చేశారే తప్ప, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించలేదన్నారు. గతంలో ప్రతి చెత్త బండికి ఒక డ్రైవర్, ఒక కార్మికుడు ఉండేవారని, కానీ ఇప్పుడు కార్మికుడిని తొలగించి కేవలం డ్రైవర్‌తోనే చెత్త సేకరణ చేయిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గృహిణులే స్వయంగా వచ్చి బండిలో చెత్త వేయాల్సి వస్తోందని, దీనిపై స్థానిక మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై కమిషనర్‌ను అడుగుదామంటే ఆఫీసులో సమయం ఇవ్వరని, పోనీ ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఇలాగైతే తాము ఓట్లేసి గెలిపించిన స్థానిక ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ప్రశ్నించారు. వార్డుల్లో సైడ్ కాల్వలు తీసే కార్మికుడు ఒక్కడే పని చేస్తున్నాడని, తీసిన చెత్తను తరలించడానికి ట్రాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఆ చెత్త అంతా తిరిగి కాల్వల్లోనే పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అనవసరమైన ప్రోగ్రామ్‌లకు, ప్రచారాలకు సమయం కేటాయిస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప, నిజమైన ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. చైర్‌పర్సన్, కమిషనర్ సిబ్బందితో కలిసి వార్డుల సమస్యలను తెలుసుకోవడానికి విజిట్ చేసిన సమయంలోనే తమ 26వ వార్డుకు జెసిబి వాహనాన్ని పంపించాలని స్వయంగా కోరినట్లు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ గుర్తుచేశారు. అయినా నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని, జెసిబి పంపించకపోగా డీజిల్ లేదు, డ్రైవర్ లేడు అంటూ శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాధ్యతారహిత్యంగా సమాధానాలు చెప్తున్నారని మండిపడ్డారు. పారిశుధ్యమే కాకుండా, ఎండాకాలం తీవ్రమవుతున్నా ఇప్పటివరకు వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించలేదని కౌన్సిలర్ ఆరోపించారు.అలాగే వీధిలైట్ల కోసం కొత్త స్తంభాలు వేసినా, వాటికి క్లాంప్స్ లేవనే సాకుతో లైట్లు అమర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ అన్ని సమస్యలపైనా మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పైన పేర్కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈ నిర్లక్ష్యంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## బక్రీదును శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- దొంగల పట్ల ప్రముత్తంగా ఉండాలి
- రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి.



**రఘునాథపల్లి, మే 20 (ప్రజాజ్యోతి) :** మత సామరస్యానికి ప్రతికగా నిలిచే బక్రీద్ పండుగను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం ఆయన సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతూ. రఘునాథపల్లి, లింగాల గణపురం,చిల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.. ప్రజలంతా పండుగను మత సామరస్యంతో జరుపుకునే విధంగా ఉండాలన్నారు.ప్రతి పండుగను ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే సమస్య పరిష్కారానికి పోలీసులను కలవాలని కోరారు.ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న చిన్న తప్పులు శాంతిభద్రతల సమస్యగా లేవనెత్తే ప్రమాదం ఉందని కాబట్టి మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే ఆసక్తికరమైన పోస్టులు పెట్టడం ద్వారా శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేసిన వారిపై పోలీస్ వారికి పెడతారని హెచ్చరించారు. దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని రూరల్ సర్కిల్ పరిధిలో గొర్రెలు మేకల దొంగతనాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు అత్యంతపై అప్రమత్తంగా ఉండాలని కోరారు పండుగ సీజన్ ఆసరుగా చేసుకొని కొంతమంది గుర్తుతెలియని దుండగులు కార్లు ఇతర వాహనాల్లో గ్రామాల్లోకి చొరబడి మేకలను గొర్రెలను దొంగించే ప్రమాదం ఉందని అన్నారు గ్రామాలలో కొత్తగా వచ్చే వాహనాలు అనుమానస్పదంగా తిరిగే వ్యక్తుల పట్ల స్థానికులు నిఘా ఉంచా లని ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు శాంతి భద్రతల పరిరక్షణకు దొంగతనాల నివారణకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు ఎలాంటి అనుమానం వచ్చిన ఆలస్యం చేయకుండా సమాచారం ఇవ్వాలని కోరారు.

## వేయి స్తంభాల దేవాలయంలో కంచి పీఠాధిపతి ప్రత్యేక పూజలు

- 10 ఏళ్ల తర్వాత వేయి స్తంభాల గుడికి సరస్వతి స్వామీజీ రాక
- వేదఘోషల మధ్య కంచి స్వామీజీకి ఘన స్వాగతం
- రుద్రేశ్వర స్వామికి 40 నిమిషాల ప్రత్యేక రుద్రాభిషేకం
- "శివతత్వం అంటే ప్రేమతత్వమే"
--- కంచి పీఠాధిపతి
- వేయి స్తంభాల దేవాలయం దక్షిణాదిలో ప్రముఖ క్షేత్రం: స్వామీజీ
- సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు తరలిరావాలి
- శంకర విజయేంద్ర సరస్వతి
- ధర్మరక్షణకు దేవాలయ దర్శనాలు అవసరం: కంచి పీఠాధిపతి





**హనుమకొండ మే 20 (ప్రజా జ్యోతి) :** హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో బుధవారం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 10 సంవత్సరాల అనంతరం స్వామీజీ వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించడం విశేషంగా నిలిచింది. ఉదయం 9 గంటలకు ఆలయానికి చేరుకున్న స్వామీజీకి దేవాలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో 142 మంది వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు, మహిళా భక్తుల మంగళహారతులు, వేదమంత్రోచ్చా రణల మధ్య స్వాగతం అందించారు. అనంతరం ఉత్తిష్ఠ గణపతి దర్శనం కల్పించారు. రుద్రేశ్వర స్వామికి నమక చమకాల మంత్రోచ్చారణల నడుమ స్వామీజీ స్వయంగా రుద్రాన్ని ఉచ్చరిస్తూ సుమారు 40 నిమిషాల పాటు అభిషేకం నిర్వహించారు. 11 లీటర్ల ఆవుపాలు, 11 లీటర్ల ఆవుపెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, పుష్పాలు, మారేడు దళాలతో విశేష అభిషేకం చేశారు. అనంతరం మహాహారతి నిర్వహించగా వేలాది మంది భక్తులు ఈ దృశ్యాన్ని తిలకించారు. తదనంతరం ఆలయ నాట్యమండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున స్వామీజీకి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామివారి శేషవస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తూ ధర్మరక్షణ కోసం దేవాలయ దర్శనాలు, దేవతారాధనలు అవసరమని పేర్కొన్నారు. వేయి స్తంభాల రుద్రేశ్వర ఆలయం దక్షిణాది రాష్ట్రాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయమని అన్నారు. "శివతత్వం అంటే ప్రేమతత్వం. ప్రేమకు ఎలాంటి పరిమితులు లేవు. లోకక్షేమమే శివుడి ఆకాంక్ష" అని తెలిపారు. శివశబ్దానికి క్షేమం, కళ్యాణం, మంగళం, ఆనందం వంటి అనేక అర్థాలున్నాయని, మానవ శ్రేయస్సే శివతత్వమని వివరించారు. మంచి పనులు చేసే వారిని శివుని కల్యాణ గుణాలు ఆకర్షిస్తాయని చెప్పారు. రుద్రాభిషేకంలో మహాన్యాసం, నమక చమకాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ 11 అనువాకాల అంతరార్థం శివసంకల్పమని తెలిపారు. రేపటి నుంచి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించాలని స్వామీజీ పిలుపుని చ్చారు. పుష్కర స్నానంతో పాప విమోచనం కలుగుతుందని, పూర్వీకులకు పుణ్యలోకాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. స్వామీజీ వెంట మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, మణికంఠ శర్మ, సందీప్ శర్మ, ప్రణవ్, దుర్గా శర్మ, శివకుమార్, అనిల్ కుమార్, నిఖిల్ శర్మ, శ్రీమన్నారా యణాచార్యులు, శ్రీవత్సవాచార్యులు, ఫణిభూషణ శర్మ, పాపరిది శర్మ, కృష్ణశర్మ తదితరులు నిర్వహించారు. కార్యక్రమంలో గండ్రాతి రాజు కూడా పాల్గొన్నారు.

## గంటూరుపల్లిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



**హసన్‌పర్తి, మే 20(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని గంటూరుపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చల్ల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శిబిరాన్ని ప్రారంభించారు. హనుమకొండకు చెందిన శరణ్య ఆసుపత్రి వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ బీవీ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి చాణిక్యరెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## వెల్ది మోడల్ స్కూల్‌లో నూతన ఇంటర్ గ్రూప్ 'ఏసిఇ' ప్రారంభం

- పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు సువర్ణావకాశం



**రఘునాథపల్లి, మే 20 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల పరిధిలోని వెల్ది తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం (2026-2027) నుండి ఇంటర్మీడియట్‌లో సరి కొత్త గ్రూప్ ఏసిఇ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్)ను ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ శ్రీ పాలకుర్తి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన గ్రూప్ కేవలం మోడల్ స్కూల్స్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. భవిష్యత్తులో ఉన్నత చదువులకు, అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు సాధించడానికి ఈ గ్రూప్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

రఘునాథపల్లి మండలంలోని పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 25లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకి మొబైల్ నెంబర్ 9000283113లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ సూచించారు.

## ఆత్మకూర్‌లో లేఅవుట్ ల్యాండ్ పూలింగ్ పనుల పరిశీలన

- అభివృద్ధి-ఆదాయ వృద్ధికి ల్యాండ్ పూలింగ్ దోహదం : ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు, మే 20 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలోని ఆత్మకూర్ మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేఅవుట్ ల్యాండ్ పూలింగ్ ను బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ల్యాండ్ పూలింగ్, లేఅవుట్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి, పనులను మరింత సమర్థవంతంగా చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా లేఅవుట్, రహదారులు, ప్లాటింగ్ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని అన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా ప్రజలు తమ భూములను అభివృద్ధి కోసం అందించడం వల్ల వారి భూముల విలువ పెరగడంతో పాటు ఆదాయం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే అభివృద్ధి చెందిన లేఅవుట్ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రణాళికాబద్ధమైన లేఅవుట్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ఆధునిక లేఅవుట్‌లను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, స్థానిక సర్పంచ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షించడం అందరి బాధ్యత








కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల్లో ఘనంగా "హెరిటేజ్ వాక్"

కాకతీయుల చారిత్రక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూరు, మే 20 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల వద్ద తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం "హెరిటేజ్ వాక్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలతో కలసి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యాటక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కటాక్షాపూర్ త్రికూట దేవాలయ పరిసరాల్లో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేవాలయ చారిత్రక విశిష్టతను పరిశీలించారు. ఈ సందర్భంగా త్రికూట దేవాలయంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో ఆలయాన్ని సంరక్షిస్తున్న తీరును ప్రశంసించారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. కాకతీయుల నిర్మాణ శైలి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న చారిత్రక సంపదను వెలికితీసి ప్రజలకు పరిచయం చేయడం అవసరమని అన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయం చారిత్రకంగా ఎంతో విలువైనదని, దీనిని పరిరక్షించేందుకు సంబంధిత శాఖలతో కలిసి చర్యలు చేపడతామని తెలిపారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. చారిత్రక వారసత్వ కట్టడాలను కేవలం సంరక్షించడం మాత్రమే కాకుండా, వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా యువతలో చరిత్రపై అవగాహన పెంపొందుతుందని అన్నారు. కటాక్షాపూర్ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ మాట్లాడుతూ.. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయంలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు సమీప చెరువులో బోటింగ్ వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతోనే "హెరిటేజ్ వాక్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కటాక్షాపూర్ వంటి చారిత్రక ప్రాంతాలను రాష్ట్ర పర్యాటక పటంలో ప్రముఖ స్థానంలో నిలపడంతో పాటు, పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్ పర్యాటక ప్రేమికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 83 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నాంపల్లి,మే,20(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 27 లక్షల 89 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచులు సుంకిశాల గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య, టీపి గౌరారం సర్పంచ్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లిరెడ్డి, చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతల కొండల్ యాదవ్, నాయకులు మేకల రమేష్, వీరమల్ల సందీప్ గౌడ్, కేతపల్లి రమేష్ యాదవ్, ఉప సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో అల్పాహారం, పండ్లు పంపిణీ

మిర్యాలగూడ, మే 20,( ప్రజాజ్యోతి ): ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు వేడుకలు బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఇండ్ల గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భారీ కేకును కట్ చేసి, మిఠాయిలు






పంచిపెట్టారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు,బంధువులకు అల్పాహారం,అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తమ అభిమాన హీరో ఎన్టీఆర్ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని ఆ బాటలోనే తాము ఆయన పుట్టినరోజులు పురస్కరించుకొని పేదవారి ఆకలి తీర్చేందుకు బాధ్యతగా ప్రయత్నించామన్నారు. అనేక సేవా కార్యక్రమాల్లో తాము భాగస్వాములు అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి ఎం నాయుడు, యనగండ్ల లింగయ్య, భాస్కర్ క్లబ్ సీనియర్ లయన్ లీడర్స్ ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి దంపతులు, కర్ర రాంరెడ్డి, బంటు రాజు సమ్మెట ఉపేందర్, ధర్మ తేజ,శివశంకర్, మహేందర్, నారి,రాము, శివ, శ్రీకాంత్,నీరుడు రాంబాబు,మనోహర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవితాలకు ధీమా.. కేంద్ర ప్రభుత్వ బీమా..!

### ఉచితంగా మత్స్య కార్మికులకు అందజేసిన సంఘం చైర్మన్ నూకల అంజి

దామరచర్ల, మే 20,( ప్రజాజ్యోతి ): మత్స్య కార్మికుల జీవితాలకు ధీమా కలిగేలా 5 లక్షల భీమా పథకం లో తన సొంత డబ్బులతో ప్రీమియం చెల్లించి మత్స్య కార్మికుల



కుటుంబాలకు అందజేశారు దామరచర్ల మత్స్య కార్మికుల సహకార సంఘం చైర్మన్ నూకల అంజి ముదిరాజ్. మత్స్య కార్మికుల కోసం భరోసా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకంలో లబ్ధిదారులుగా నమోదు చేసుకున్నవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల బీమా సొమ్ము అందజేయబడుతుంది.మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం పొందిన సభ్యులందరూ ఈ బీమా పథకానికి అర్హులు. ఈనెల 23 లోగా సభ్యులందరూ ఎన్ ఎఫ్ డి పి ( నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ ) పోర్టల్ లో నమోదు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీనిలో భాగంగా గత వారం రోజులుగా సంఘంలోని సభ్యులందరికీ జిల్లా మత్స్య శాఖ అసిస్టెంట్ కిషోర్, మధుల ఆధ్వర్యంలో దామరచర్ల, బొత్తలపాలెం, రాజగట్టు గ్రామాలకు చెందిన మత్స్యకారులందరికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. మత్స్యకారుల సంక్షేమం కోసం బీమా ప్రీమియం చెల్లిస్తూ సభ్యులందరికీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నానని, సంగం చైర్మన్ అంజి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులను కోరారు.

## చెప్పుల్లేకుండా వాకింగ్ చేస్తే ఎన్ని ప్రయోజనాలున్నాయో.!?

### – రక్త ప్రసరణ మెరుగు.. ఒత్తిడి, ఆందోళన దూరం – శరీరానికి, మనసుకు అద్భుతమైన ప్రయోజనాలు

నాంపల్లి, మే,20(ప్రజా జ్యోతి): ఉదయాన్నే చెప్పులు, బూట్లు లేకుండా నేరుగా నేల, గడ్డి, ఇసుక నేలపై నడవడం, వాకింగ్



చేయడం వలన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయని వైద్యనిపుణులు చెప్తున్నారు. నడవడానికి శుభ్రమైన స్థలాన్ని ఎంచుకొని చెప్పుల్లేకుండా నడిస్తే ఆరోగ్యానికి మంచిది. శరీరానికి, మనసుకు అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. పాదాలకు ఎలాంటి రక్షణ లేకుండా నడవడం ద్వారా రక్తప్రసరణ మెరుగుపడుతుంది. పాదాల కండరాలు బలపడతాయి. ఒత్తిడి, ఆందోళన దూరం అవుతాయి. గుండె ఆరోగ్యానికి, రక్తపోటుకు ఇది మేలు చేస్తుందని చెబుతున్నారు.

**ప్రయోజనాలు....**

చెప్పులు లేకుండా నడవడం ద్వారా పాదాల అడుగున అనేక నరాలు ఉంటాయి. ఇవి సహజంగా ఉత్తేజితమై శరీరంలోని వివిధ అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. పాదం కండరాలు, ఎముకలు బలపడతాయి. ఇది పాదానికి సహజంగా ఉన్న ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మట్టి, ఇసుక,గడ్డి వంటి అనేక రకాల ఉపరితలంపై నడవడం ద్వారా శరీర ప్రాధాల బ్యాలెన్స్ మెరుగుపరచుకుంటుంది. ప్రకృతిలో అనుభూతి పాదాలు నేరుగా నేలతో తాగడం వల్ల ప్రకృతిలో ఉంటున్న అనుభవం కలుగుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో సహాయపడుతుంది. చెప్పుల్లేకుండా నడవడం వల్ల పాదాల నరాలపై ఒత్తిడి తగ్గి రక్త ప్రసరణ మెరుగవుతుంది. నడుము నొప్పి, అరికాలి పాజిటివ్స్ వంటి వాటిని నివారించడంలో చెప్పులు లేకుండా నడవడం సహాయపడుతుంది. భూమి యొక్క ఉపరితలంలో శరీరాన్ని అనుసంధానం చేయడం వల్ల నొప్పులు, వాపులు తగ్గుతాయని చెబుతున్నారు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, మెరుగైన నిద్ర వస్తుందని, ఒత్తిడి స్థాయిలో తగ్గడంతో పాటు మొత్తం శరీరారోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు చెబుతున్నారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల చీలమండ మోకాలు నొప్పులు తగ్గించవచ్చని, కండరాల బలాన్ని మెరుగుపరుస్తుందని, పాదాలు వంకర్లు పోకుండా కాపాడుతుందని, శారీరక మానసిక ప్రవర్తన మార్పులను, నిద్ర హార్మోన్లు భావోద్వేగాలు శరీర ఉష్ణోగ్రతను కాపాడుతుందని చెబుతున్నారు.చెప్పుల్లేకుండా నడవడంపై మీ శరీర సహజ కదలికలకు సహాయపడుతుంది.

**జాగ్రత్తలు....**

చెప్పులు, బూట్లు లేకుండా నడవడం, వాకింగ్ చేసేటప్పుడు రాళ్లు, ముళ్ళు గుచ్చుకోకుండా చూసుకోవాలి. రాళ్లు, పొడుచుకునే పదార్థాలు, పాదాలకు గాయపడే ప్రమాదం ఉంది. అనుభవం లేని వారు చెప్పులు లేకుండా నడవడం సాధ్యపడకపోవచ్చు.. ముఖ్యంగా అలవాటు లేని వారు మోకాలు లేదా వెన్నెముకకు సమస్యలు చర్మ సమస్యలు రావచ్చు.. మరి ముఖ్యంగా షుగర్ వ్యాధి ఉన్నవారు, చిన్న పిల్లలు మరియు వృద్ధులు వైద్యుల సలహా మేరకు నడవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు...

## నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం పై రైతులకు అవగాహన

పాలకవీడు, మే 20(ప్రజా జ్యోతి ): రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రవేత్తల బృందాలు ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం' ద్వారా రైతులకు సేవలు అందిస్తారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం లో భాగంగా జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం లోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్త రాములమ్మ నేతృత్వంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం పాలకీడు మండలం లోని రైతు వేదికలో బుధవారంరోజు నిర్వహించారు.

వానాకాలం సీజన్ కు ముందు రైతులు విత్తన రకాలు ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, రసాయన ఎరువులు (యూరియా మితిమీరిన) వాడకం వల్ల నేల సారం తగ్గుతుందని దీనివల్ల కలిగే అనర్థాలపై వ్యవసాయ కీటక శాస్త్రవేత్త రాములమ్మ రైతులకు అవగాహన కల్పించారు. రసాయన పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రీయ వ్యవసాయం పంట మార్పిడి పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల వ్యవసాయ అధికారి బి కళ్యాణ్ చక్రవర్తి



మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకుంటూ పంటల సాగును ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వై శ్రీకాంత్, ప్రొఫెసర్లు కుమార్, సుశీల, రైతులు పాల్గొని శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చించారు.

## ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించాలి

నాంపల్లి, మే,20(ప్రజా జ్యోతి): మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని దేవత్ పల్లి, ముష్టిపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల గ్రామాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం భారత కమ్యూనిస్టు పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిదంగా శుంకిశాల గ్రామ శాఖ నందు సిపిఐ పార్టీ కార్యాలయాన్ని ఆయన పునః ప్రారంభించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన సూచించారు. కార్మిక చట్టాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండా, వందేళ్ళ సందర్భంగా భారతదేశంలో ప్రపంచంలో అనేక మార్పుల కోసం అనేక ఉద్యమాలకు సారధ్యం అయినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ మనం ఖమ్మంలో కవాతు నిర్వహించిన దాదాపు మూడు, నాలుగు లక్షల మందితోనే ఖమ్మం నగరబోడ్డున భారత కమ్యూనిస్టు సభ నిర్వహించడం జరిగింది. 50 ఏళ్ల నాడు చాలామంది పేద ప్రజలకు భూములు లేవు. కొంతమంది దగ్గరనే భూములు ఉన్నాయి. ఆనాడు దున్నేవాడిదే భూమి కావాలని నిలబెట్టినటువంటి జెండా ఎర్ర జెండా... పోలీస్ పటేల్ ,పట్వారిలు దొరల ముందల వాళ్ల ముందర చెప్పులు వేసుకోలేకపోయే జనాన్ని ఆత్మ గౌరవంతోనే నిలబట్టినటువంటి పార్టీ ఎర్ర జెండా అన్నారు. దళితులని వెనుకబడిన వర్గాల మీద దాడులు చేస్తే ఆనాడు ఎర్రజెండా పార్టీ ఆత్మగౌరవం నిలిపి బంధూకు పట్టించి, దున్నేవాడికే భూమి కావాలని, కష్టజీవుల కోసం నీతి న్యాయం కోసం పేదవాళ్ల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా పార్టీ. శాసనసభల్లో పేదవాళ్ల సమస్యల పట్ల మాట్లాడే నాయకులు కరువయ్యారు. మన ప్రాంతంలో మంచి వ్యవసాయ భూములు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సభ్యులుగా చట్టసభలలో రూ.70 కోట్లు, 80 కోట్లు, 100 కోట్లు పెట్టి గెలుస్తున్న సందర్భంలో ఒక కమ్యూనిస్టు పార్టీగా ఒక రైతు బిడ్డగా సామాన్య ఒక గ్రామీణ ప్రాంతానికి పల్లెటూరు నుండి నేను కమ్యూనిస్టు పార్టీ శాసనమండలి సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను ఎస్సీ ,ఎస్టీ, బీసీ వర్గాల పక్షంగా చేనేత కార్మికుల పక్షంగా నిలబడి ఎర్ర జెండా పార్టీ అవనిత్యాన్ని పేదవర్గాల కష్టసుఖాల్లో నిలబడతానని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి



వచ్చిన నాడు పెట్రోలు, డీజిల్ చార్జీలు ఎంత ఉన్నాయంటే 50 రూపాయలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ. 2500 ఇవ్వడంలో పెన్షన్లు, వరి ధాన్య కేంద్రాలలో వడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు జనం పాట జగన్, చెల్లం పాండు రంగారావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి, బుషిపాక యాదయ్య, కానుగుల మహేష్, గ్రామశాఖ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలి

### చిట్యాలలో మెడికల్ షాపుల బంద్, భారీ ర్యాలీ

చిట్యాల మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆన్‌లైన్, నకిలీ మందుల విక్రయాలను




పూర్తిగా నివారించాలని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లపు నరేందర్ డిమాండ్ చేశారు.ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల పట్టణంలో మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మందుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని, మార్కెట్లో నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని కోరారు. అలాగే మందుల అక్రమ అమ్మకాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లపై నియంత్రణ తీసుకురావాలన్నారు. చిట్యాల పట్టణం, మండల వ్యాప్తంగా మెడికల్




షాపులు మూసివేసి బంద్ పాటించారు. అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బ్యానర్లు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అంతటి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఏనుగు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యానారాయణ, కోశాధికారి కైరం కొండభాస్కర్, సభ్యులు ఎస్. వెంకన్న, అంతటి స్వామి, నవీన్ రెడ్డి, గంజి శ్రీనివాస్, గంజి గోవర్ధన్, శ్రీశైలం, లింగస్వామి, నగేష్, భరత్, అరుణ్ కుమార్, రాజశేఖర్, వెంకటేశం, విక్రమ్, పాషా, రాకేష్ గౌడ్, మధు, దుర్గయ్య, మెహర్ బాబు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు

ఆలేరు మే 20 ప్రజా జ్యోతి: పేద కుటుంబంలో జన్మించిన రవి చదువుకు పేదరికం అడ్డు కాదు అని నిరూపిస్తూ కష్టపడి చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా పొందారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా



మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన మైలారం ఇస్తారు సత్తమ్మ కుమారుడు రవి 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ డాక్టర్ పట్టా పొందడం ఎంతో గర్వకారణం. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను పూర్తి చేశారు. కష్టపడి చదివి డాక్టరేటు పొందడం ఎంతో సంతోషమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ వైస్ చైర్మన్ శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మల్లేష్ పర్యవేక్షణలో రేషనాలిజమ్ ఇట్స్ ఇంఫాక్టు ఆన్ కంటెంపరరీ ఫిలాసఫీకలు స్కూల్స్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. సమాజంపై హేతువాద ప్రభావం ఎలా ఉందని అంశం మే ఈ పరిశోధన ప్రధాన సారాంశం అన్నారు. తన డాక్టరేటును తన తండ్రికి అంకితం చేస్తున్నట్లు రవి భవోద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం రవి కుటుంబ సభ్యులు మిత్రులు గ్రామస్తులు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు బాలికలకు ఉచిత వైద్య శిబిరం


చిట్యాల మే 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా చిట్యాల పురపాలక సంఘంలో నేడు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గురులింగం ఒక ప్రకటనలో తెలిపారు.



పురపాలక పరిపాలన కమిషనర్ సంచాలకులు, నల్గొండ జిల్లా పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు చిట్యాల పట్టణ పేదరిక నిర్మూలనా విభాగం, స్వయం సహాయక మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 15 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన అమ్మాయిల కోసం నేడు, గురువారం పురపాలక కార్యాలయంలో ఈ వైద్య శిబిరం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి పురపాలక సంఘ పరిధిలోని కౌన్సిల్ సభ్యులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని అర్హులైన బాలికలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో స్టార్టర్లు, మోటార్ వైర్లు దగ్ధం

ఆత్మకూర్ ఎం, మే 20: మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్‌లో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా స్టార్టర్లు, మోటార్ వైర్లు పూర్తిగా కాలిపోయిన ఘటన చోటుచేసుకుంది.



ఈ ఘటనలో మంటిపల్లి వెంకటేష్, సారాజి మల్లేష్, పాలగాని కళమ్మ, సారాజి మధుకు చెందిన వ్యవసాయ మోటార్ల స్టార్టర్లు, వైర్లు దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. బాధితుల వివరాల ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్‌లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. వెంటనే గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్‌కు సమాచారం అందించగా, వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. ఫైర్ ఇంజన్ వచ్చేలోపు మంటలను ఆర్పేందుకు మంటిపల్లి వెంకటేష్, నాయిని యాదిరెడ్డి, జినుకల నర్సింహా తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందని తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ.1.50 లక్షలకుపైగా నష్టం జరిగిందని, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## ఉప్లూర్ గ్రామంలో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 20 :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరియు "మన ఊరు - మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉప్లూర్ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. మధుకర్ గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీటీవీ వ్యవస్థలు 24 గంటల నిఘా ద్వారా సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అలాగే నేరాల నియంత్రణ మరియు దర్యాప్తులో పోలీసులకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా "కమ్యూనిటీ పోలీసింగ్" వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## వడదెబ్బ నుంచి రైతులకు రక్షణే లక్ష్యం పాడి సెంటర్ తనిఖీలో ఎమ్మార్వో బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 20** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో బాలయ్య బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా కేంద్రంలోని ధాన్యం కొనుగోలు విధానం రైతులకు అందుతున్న సౌకర్యాలు ధాన్యం తరలింపు పరిస్థితులపై పరిశీలించారు. అనంతరం ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ వచ్చే రెండు మూడు రోజుల్లో వేసవి ఎండలు తీవంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వడదెబ్బకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరగా రైస్ మిల్లకు తరలించే చర్యలు చేపట్టాలని సొసైటీ సిబ్బందికి ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ముఖ్యంగా ట్రాన్స్పోర్ట్ విషయంలో సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు త్రాగునీరు టెంట్ మౌలిక వసతులు కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జీలుగా విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

### - అధ్యక్షులు పరుచూరి సంఘమేశ్వర్ రావ్



**రుద్రూర్, మే 20 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని రాయకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బుధవారం 50% సబ్సిడీతో జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పరుచూరి సంఘమేశ్వర్ రావు మాట్లాడుతూ.. రైతులు జీలుగా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాపాస్ బుక్ జిరాక్స్, తీసుకొని ఏఈఓ దగ్గర పర్మిట్ జనరేట్ చేసుకొని రాయకూర్ సంఘానికి వచ్చి 30 కేజీల బస్తా ధర =o. 2452.50/- చెల్లించి తీసుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు తోట అరుణ్ కుమార్,ఏఈఓ వెంకటేష్,మాజీ ఎంపీటీసీ హన్మంత్ రావు, సంఘ పరిధిలోని గ్రామాల రైతులు తాటే నితిన్, కోర్బ సాయిలు, తోట వెంకటేశం, కాసుల పోశెట్టి, సంఘ మాజీ కార్యదర్శి గంగారాం, సంఘ సెక్రటరీ ఎర్రోళ్ల సాయికిరణ్, సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండలంలో జనగణ సర్వే పై సమీక్ష సమావేశం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 20** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఈరోజు జనగణ సర్వే సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇనుమ రైటర్ల సహకారంతో ఇంటింటి జనగణ సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని. అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూపర్వైజర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్ ఐ జి పి ఓ లు అధికారులు టీచర్లు పాల్గొన్నారు


## అక్రమ నిర్మాణాలు ఆపాలని గ్రామ సర్పంచ్‌కు సెక్రెటరీకి వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రజలు



**ప్రజాజ్యోతి, బాల్కొండ మే 20** బాల్కొండ మండల కేంద్రంలో గుట్టమీద ఆంజనేయ ఆలయ భూమి లో అక్రమ నిర్మాణం ను ఆపాలని బాల్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీ పాలకమండలి వారికి ఆలయాకమిటి గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. 1382 సర్వే నెంబర్ గల భూమిలో నిర్మాణం కోసం ఫెక్ డాక్యూమెంట్ లు సమర్పించిఅక్రమ నిర్మాణం చేయుటకు సయ్యద్ రియాజ్, రవికిరణ్ గౌడ్ లు పునుకున్నారు. ఈ ఇరువురి అక్రమానిర్మాణానికి ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని, తదుపరి కోర్టు ఉత్తరువులు వచ్చేవరకు నిర్మాణం జరగకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుట్టమీద హనుమాన్ కమిటీ వీడీసీ సభ్యులు గుండ్రత్తి నడిపి పోశెట్టి, కుమ్మరి గంగాధర్, గడ్డం రవి గోపు గంగాధర్,కద్దల్ పెద్ద రాజేశ్వర్ మరియు గ్రామ పెద్దమనుషులు, గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం





**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 20** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బాల్కొండ మండల భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బాల్కొండ ఎం ఆర్ ఓ శ్రీనివాస్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అరుగాలం పండించిన వరి మొక్కజొన్న పంట ధాన్యన్ని వెంటనే ఎటువంటి తరుగులేకుండా కొనుగోలు చేయాలి. రానున్న ఖరీఫ్ సీజన్ లో ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులు పంట పండించేందుకు స్వేచ్ఛను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కాల రవి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు చేపూర్ గంగాధర్,ఐటీ సెల్ మండల కన్వీనర్ కొత్తింటి రాకేష్,మాజీ ఎంపీటీసీ యెంగంటి లింగాగౌడ్ అంబటి నడ్పి గంగారాం,బీజేపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్కొండలోని ఎన్టీఆర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలి

### - సర్పంచుకు మెమోరాండం అందజేసిన కాలనీవాసులు



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 20** బాల్కొండ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ ఏర్పడి 30 సంవత్సరాలు గడుస్తున్నా కనీస సౌకర్యాలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. గత 30 సంవత్సరాలుగా బాల్కొండలో ఎందరు సర్పంచులు మారిన బాల్కొండలోని ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ,సిసి రోడ్లు మారడం లేదు ఇందుకు కారణం ఏమిటంటే కొందరు కబ్జాదారులు ఎన్టీఆర్ కాలనీలోని ప్లాట్స్ను కబ్జా చేసుకుని అక్కడ నివసిస్తున్నారు. ఈ కాలనీలో గత రెండు సంవత్సరాల ముందు నిజామాబాద్ నుంచి గవర్నమెంట్ అధికారులు వచ్చి వారు సర్వే చేసి ఎన్టీఆర్ కాలనీలో అనేక అవకతవకలు ఉండటం వలన వారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. ఆ కాలనీలో కొందరు నాయకులు వారి వారి ప్రైవేట్ ప్లాట్స్ను కాపాడుకోవడానికి చూస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. వారి వలన ఎన్టీఆర్ కాలనీవాసులు గత 30 సంవత్సరాలుగా రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నరకయాతాన అనుభవిస్తున్నారు. ఎన్టీఆర్ కాలనీలో 30 ఫీట్ల రోడ్లను వాటికి డ్రైనేజీలు కట్టలేక పోతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి కాలనీ వాసులకు న్యాయం జరిగేలా చేయాలని గ్రామ సర్పంచ్, ఎమ్మార్వో చూడాలని కాలనీవాసులు వాపోతున్నారు. గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యే,మాజీ మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి ఎన్నో నిధులు బాల్కొండకు ఇచ్చిన అనేకమంది సర్పంచులు ఎన్టీఆర్ కాలనీ పట్టించుకోలేకపోయారు. ఇప్పటికైనా దయ తలచి కాలనీని అభివృద్ధి పథంలో నడిపియాలని ముందుగా డ్రైనేజీ వ్యవస్థను రోడ్డు వ్యవస్థను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఎన్టీఆర్ కాలనీ వాసులు బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా కాలనీవాసుల యందు దయ తలచి ఎన్టీఆర్ కాలనీ అభివృద్ధి పదంలో నడిపిస్తారని కాలనీవాసులు ఎదురుచూస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీవాసులు పాల్గొని సర్పంచ్కు మెమోరాండం సమర్పించడం జరిగింది.

## నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ: రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అవసమగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు బుధవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ, ప్రతి కేసులో సాక్షులు మరియు ముద్దాయిలకు సమన్లు తప్పనిసరిగా అందేలా చూసి త్వరగా నేరస్తులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై గట్టి నిఘా ఉంచాలి అని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసులపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించి, అన్ని కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. పాత పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై జరిగే నేరాలపై వేగవంతమైన విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బెట్టింగ్‌ను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** మే 22న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం పరిశీలించారు. కార్యక్రమం సజావుగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేదిక ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయం, తాగునీటి వసతి మరియు ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏసీ ఎల్బీ గిరి, జెడ్పీ సీఈఓ చందర్, డీపీఓ మురళి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** స్కూల్ తండా గ్రామ పంచాయతీలో నూతన ఐమాక్స్ లైట్ల ఏర్పాటు చేయడం జరిగింది. స్కూల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డు మరియు 6వ వార్డ్ లో నూతన ఐమాక్స్ లైట్లు గ్రామ సర్పంచ్ బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా వీధులలో వెలుగులు ప్రసరించే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఐమాక్స్ లైట్లు ప్రజలకు రాత్రి సమయంలో భద్రతతో పాటు సౌకర్యాన్ని కల్పించనున్నాయి. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగావత్ రమేష్,వార్డ్ సభ్యులు సరిత, రంజిత్, భూలి బాలు నాయక్, లలిత నరేష్, సంతోష్, తిరుపతి, సుజాత భోజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగుతాయని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

## డోంగ్లిలో ప్రారంభమైన జొన్న కొనుగోలు కేంద్రం





**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 20** రైతులకు ఊరట కలిగించే విధంగా డోంగ్లి మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో ప్రభుత్వం జొన్న కొనుగోలుకు అనుమతి ఇవ్వడంతో సహకార సంఘం ఆవరణలో కేంద్రాన్ని ప్రారంభించారు. సహకార సంఘం అధ్యక్షుడు రమేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి, పూజలు నిర్వహించి, జొన్నలను తూకం వేసి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులకు క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర లభించడం వల్ల ఆర్థికంగా మేలు జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానంద్ దేశాయి, ప్రత్యేక అధికారి రమ్యా, సర్పంచ్‌లు యూనుస్ పటేల్, సంగ్రామ్ పటేల్, బస్వరాజ్ పటేల్, నాయకులు అడ్వకేట్ బస్వరాజ్ పటేల్, విలాస్ పటేల్, ధనంజయ్ పాటిల్, ఓంకార్ పాటిల్, శివారెడ్డి, తహసిల్దార్ రంజిత్, ఏవో శివకుమార్, ఏఈవో గజానంద్, కార్యదర్శి బాబురావ్ పటేల్, ఉప కార్యదర్శి వీరేష్, సిబ్బంది ఇర్వంత్, అంజయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## జంగంపల్లి శాకంబరి రైస్ మిల్లును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జంగంపల్లి గ్రామంలోని శాకంబరి రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం కొనుగోలు ,అన్‌లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా పీపీసీల వద్ద పెండెన్సీ తగ్గించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత పీక్ ప్రొక్యూర్‌మెంట్ సీజన్ , వర్షాల అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వాహనాల క్లియరెన్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ నుండి సుమారు 85 శాతం బాయిల్డ్ రైస్ అలొకేషన్ ముందుగానే అందినందుకు మిల్లర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడం మరియు వాహనాల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, , జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డిసిఎస్ఓ), డీఎం సివిల్ సప్లైస్, తహసీల్దార్ డీటీసీఎస్ , తదితరులు పాల్గొన్నారు.

## ఖాకిల మానవత్వం

### - వర్షాన్ని సైతం లెక్క చేయని ఎస్ఐ కొండా విజయ్

**బీబీపేట్ ప్రజా జ్యోతి 20** బీబీపేట్ మండలంలో మంగళవారం రోజున రాత్రి కురిసిన అకాల వర్షం మరియు భారీగా వీచిన ఈదురు గాలలకు సీతారాంపల్లి నుండి తుజల్ పూర్ వరకు రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయని విషయం తెలుసుకున్న ఎస్ ఐ కొండా విజయ్ వెంటనే స్పందించి సిబ్బంది తో కలిసి అక్కడకు చేరుకున్నారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సిబ్బందితో కలిసి స్వయంగా శ్రమించి రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అనంతరం రాకపోకలను పునరుద్దరించారు .వీరి మానవతా దృష్తదానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## హజ్ యాత్రికులకు ఘన వీడ్కోలు

– రాష్ట్ర శాంతి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు




**పరిగి, మే 20 (ప్రజాజ్యోతి) :** పవిత్రమైన హజ్ యాత్ర కోసం మక్కా ముకర్రమా అలాగే మదీనా మునవ్వరా పుణ్యక్షేత్రా లకు బయలుదేరుతున్న యాత్రికులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో శాంతి, శ్రేయస్సు, సామరస్యం నెలకొనాలని, అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాహెబ్ అలాగే కేటీఆర్ సాహెబ్‌లకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మహమూద్ అలీ సాహెబ్, టీఎస్ఎంఎఫ్‌సీ మాజీ ఛైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, మాజీ ఛైర్మన్ మహమ్మద్ సలీం సాహెబ్, మాజీ ఛైర్మన్ మసీ ఉల్లా ఖాన్, మాజీ ఛైర్మన్ ఇంతియాజ్ ఇషాక్, మాజీ ఛైర్మన్ నియాజీ సాహెబ్, మాజీ సభ్యుడు వహీద్ అహ్మద్, మాజీ సభ్యుడు ఇర్ఫాన్ ఉల్ హక్, హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఇర్ఫాన్ ఖురేషీ తదితర గౌరవనీయులు హాజరయ్యారు. అలాగే పరిగి 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీతో పాటు పలువురు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొని హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఐక్యత, శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని యాత్రికులను కోరారు. చివరిగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యాత్రికులందరి హజ్‌ను స్వీకరించి, వారికి సురక్షితమైన ప్రయాణాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## ది గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ తాండూరు అధ్యక్షుడిగా కట్కం వీరేందర్

– శుభాకాంక్షలు చెప్పిన కుటుంబ సభ్యులు బంధువులు




**తాండూరు మే 20 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌లో గల ది గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ తాండూరు అధ్యక్షుడుగా కట్కం వీరేందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా కట్కం వీరేందర్ ఎన్నిక కావడం చాలా సంతోషకరంగా ఉందని వ్యాపారస్తుడు కొండా బాల్ రాజ్ కుటుంబ సభ్యుల తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది రైతులకు, వ్యాపారస్తులకు వెన్నుదన్నుగా ఉన్న మా బావ కట్కం వీరేందర్ ది గ్రీన్ అండ్ సీడ్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడుగా ఎన్నిక కావడం సంతోషకరమైన విషయం అన్నారు. అలాగే కార్యవర్గంలో ఎన్నికైన ఉపాధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి ధర్మీది ప్రభు, సహాయ కార్యదర్శి నాగారం జగదీష్, కోశాధికారి బోజిరెడ్డి లకు శుభాకాంక్షలు చెప్పారు.

## భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు ఒంటరి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటు

– మల్కాజిగిరి సిపి బి.సుమతి సాసోపేత నిర్ణయానికి సర్వత్ర అభినందన వెల్లువలు

– హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్ రెడ్డి.



**అబ్దుల్లాపూర్ మెట్టు మే20 (ప్రజాజ్యోతి) :** భావి భారత పౌరులుగా ఎదగాల్సిన కొందరు విద్యార్థులు రాత్రి వేళల్లో ఒంటరి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సమాజానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని ఈ విష సంస్కృతి ఇలాగే కొనసాగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తన మనసులోని భావాలను పంచుకున్నారు. మనం సాంకేతికంగా పురోగతి సాధించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవలసిన విద్యార్థులు పోకిరి చేష్టలతో మహిళ ఐపీఎస్ అధికారి పట్ల ప్రవర్తించిన తీరు యావత్ తెలంగాణ జాతిని నివ్వర పరిచిందన్నారు. మన విద్యావ్యవస్థ ఎటువైపు దిగజారుతున్నదని, మన పయనం ఎటువైపు కొనసాగుతున్నదని ఆయన ప్రశ్నించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి సాహసోపేత నిర్ణయానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, దిల్సుక్నగర్ బస్టాండ్ సమీపంలో జరిగిన సంఘటన జుగుప్సను కలిగిస్తుందన్నారు. ఒక ఉన్నత స్థాయి ఐపీఎస్ అధికారిని సాధారణ మహిళగా రోడ్డుపై నిలబడితే 40 మంది మగవారు ఆమెను చుట్టూ ముట్టారు. అందులో ఉన్న అత్యధికులు విద్యార్థులే కావడం విచారించదగ్గ విషయం అన్నారు. ఒక్కరు ఒక వేటగాడిలా ప్రవర్తించిన వెనుక ఉన్న వికృత సైకాలజీని మనం లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఆ విద్యార్థుల గుంపు కూడా ఒకే మాదిరిగా కాకుండా పలు బ్యాచులుగా మారి ఆమెను చూడగానే ఒకేలా స్పందించాయంటే రాత్రి వేళల్లో వెళుతున్న యువతలో ఈ మానసిక రోగం ఉందో అర్థమవుతుందన్నారు. ఉద్యోగం సొంత పనుల నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రోడ్డుపైన నిలబడితే కామంతో కళ్ళు మూసుకుపోయిన వీరు శరీర వాంఛలు తీర్చుకుని ఒక వ్యాపార వస్తువు, నీ రేటెంత అని అడిగే ధైర్యం వారికి ఎక్కడి నుండి వచ్చిందంటే అది మన పితృ సౌమ్య వ్యవస్థ వారికి ఇచ్చిన లైసెన్సు అన్నారు. రాత్రిపూట బయట ఒంటరిగా మహిళ కనిపిస్తే ఆమెను ఏమైనా అడిగే హక్కు తమకు ఉందనే భ్రమలో వీరు బ్రతుకుతున్నారు. ఒంటరిగా ఉన్నప్పుడు భయపడే ఒక విద్యార్థి ప్రక్కన మరో ఇద్దరు తోడు కాగానే తన నైతికతను చంపేసుకుంటున్నాడు. ఒకడు నీచంగా వాగితే ప్రక్కన ఉన్నవాడు నవ్వి ప్రోత్సహిస్తున్నాడని, ఆ ప్రోత్సాహం వారిని మరిన్ని అసభ్య పదజాలాలు వాడేలా చేస్తుందని, రాత్రి చీకటి తమను గుర్తుపట్టనివ్వదని ధీమా వారిని పిరికిపందల నుండి వేటాడు మృగాలుగా మారుస్తుందని, తాము ఒక వస్తువు అనుకోని రేటు కట్టాలని చూసిన వ్యక్తి తమ చేతులకు బేడీలు వేసే అత్యున్నత శక్తి అని వారికి తెలిసినప్పుడు వారి అహంకారం ఒక్కసారిగా కుప్పకూలి పోతుందని, నువ్వు ఏ అమ్మాయిని చూసిన ఆమె వెనుక ఒక కమిషనర్ ఆఫ్ పోలీస్ సుమతి ఉండొచ్చని భయం నీ మెదడులో నిరంతరం ఉండాలి అనేలా సిపి సుమతి కామాంధులకు సందేశం పంపించిందన్నారు. చదువుకుంటే డిగ్రీలు వస్తున్నాయి కానీ క్యారెక్టర్ రావడం లేదని, ఆ విద్యార్థులకు ఇప్పుడు కావలసింది జైలు శిక్షతో పాటు క్రమశిక్షణ నేర్పి తెరపి కావాలని, ఆమె పట్టుకుంది 40 మంది విద్యార్థులను కాదని, మన కళ్ళ ముందు ఉన్న ముసుగును తొలగించాలని అక్కడ ఉన్నది కేవలం ఒక అధికారిని కాదు అని, ఆమె మన సమాజపు ఆత్మగౌరవమని ఆమెకు హ్యాట్సాఫ్ అన్నారు నల్ల మహేందర్ రెడ్డి.

## కాంగ్రెస్ పార్టీలోకి పాముల శ్రీనివాస్

– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్



**కొత్తూర్ మే 20 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు పాముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ నేతృత్వంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సూచనలను తప్పక పాటించాలి




– వైద్య పరీక్షలతోనే ఆరోగ్య సమస్యలు తెలుస్తాయి
– టీబీ ముక్త్ భారత్ అభియాన్ సక్సెస్
– వైద్యుల సలహాలు ఎంతో అవసరం
– సంగెం కలాన్ గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి

**తాండూరు మే 20 ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరు కూడా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడంతో ఆరోగ్య సమస్యలు తెలుస్తాయని సంగెం కలాన్ గ్రామ సర్పంచ్ కామిని మీనాక్షి గ్రామ ప్రజలకు సూచించారు. బుధవారం రోజు జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల బృందం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగెం కలాన్ గ్రామ సర్పంచ్ మీనాక్షి అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరు కూడా టీబి వ్యాధిపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 80 మంది ప్రజలకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. దీంతో వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ఆరోగ్య విషయాలు ఎప్పటికప్పుడు తెలుస్తాయని చెప్పారు. అనుకొని అనారోగ్య సమస్యలు వస్తే ఆర్థిక సమస్యలు వస్తాయని గుర్తు చేశారు. ముందుగానే వైద్య పరీక్షలు చేసుకోవడంతో వ్యాధి లక్షణాలు ముందుగానే గుర్తించడం వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య బృందం, యంఎల్ హెచ్ పీ వినోద్, ఏఎన్ఎం, భారతి, ఆశలు వర్క్స్ శ్రీదేవి, లక్ష్మి, సంజన, సుజాత, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఎల్.రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, పకీరప్ప, శరీపో ద్దీన్. సంజీవ రెడ్డి, యెస్పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల

# జాబితా సవరణకు ఏర్పాట్లు వేగవంతం




**పరిగి, మే 20 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల శాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం 01 అక్టోబర్ 2026ను అర్హత తేదీగా ప్రకటిస్తూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఢ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏలు), బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఎన్నికల నమోదు అధికారి సూచించారు. జూన్ 15 నుండి శిక్షణ, ప్రింటింగ్ పనులు ప్రారంభమవుతాయని, జూన్ 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, ఆ తర్వాత ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 1న ప్రచురించనున్నారు. 01 అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం రాజకీయ పార్టీల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ కాలనిలో కార్డెన్ సర్చ్

– 30 ద్విచక్ర వాహనాలు 6 ఆటో లను స్వాధీనం చేసుకున్న పోలీసులు – నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాం

– గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

– అనుమానితులు సంచరిస్తే పోలీసులకు పట్టించండి – స్థానిక కాలనీ ప్రజలకు అవగాహన కల్పించిన డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య




**తాండూరు మే 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, తాండూర్ డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య నేతృత్వంలో తాండూరు పట్టణ శివారు లోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం రోజు తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ లో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో భారీగా పాల్గొన్న పోలీస్ బలగాలు కాలనీలోని అన్ని నివాసపు ఇండ్లను విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ కాలనీ లోని పలు ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, జీపులను స్వాధీనం చేసుకుని వాహన దారుల ఆధార్ కార్డు, వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించామని చెప్పారు. అలాగే కాలనీలో ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్ వంటివి విక్రయాలు చేపట్టడం, మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు చేశామని వెల్లడించారు. కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను, 6 ఆటోలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అంతే కాకుండా కాలనీలో నివాసం ఉంటున్న ఇద్దరు రౌడీ షీటర్స్, మరో ఇద్దరు సస్పెక్ట్స్ లకు చెందిన నివాసపు ప్రాంతాల్లో తనిఖీ చేశారు. అనుమానస్పదంగా సంచరించిన వ్యక్తుల మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. అలాగే ప్రత్యేక డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ తో నేరస్థులను తనిఖీ చేశారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు, స్థానిక ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించడం ద్వారానే సమాజంలో నేరాలను పూర్తిగా అరికట్టగలుగుతామని వివరించారు. ప్రతి కాలనీ వాసి తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతే కాకుండా నిత్యం ఎక్కడో ఓ చోట మోస పోతున్న సైబర్ నేరాల పట్ల, మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా, గంజాయి అమ్మకాలు లేదా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్‌పి స్థానిక ప్రజలకు సూచించారు. ఈ తనిఖీలలో తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్, కరణ్‌కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ధారూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములుతో పాటు మరో ఎనిమిది మంది ఎస్ఐలు, 54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు పాల్గొన్నారని తెలిపారు.

## సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ భారీ బైక్ ర్యాలీ




**అబ్దుల్లాపూర్ మెట్టు మే 20 (ప్రజాజ్యోతి) :** తాపీ మేస్త్రికి హటావో సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో అంటూ హయత్ నగర్ జోన్ కుంట్లూరు సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నినదించారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ పిలుపునందుకొని వారు కుంట్లూరు చౌరస్తా నుండి హయత్ నగర్ భాగ్యలత, తొర్రూరు మీదుగా ఇంజాపూర్ వరకు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలామంది సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ తమ యొక్క మెటీరియల్ స్క్రాప్ దుకాణంలో అమ్ముకొని ఆటో డ్రైవర్లుగా క్యాబ్ డ్రైవర్లుగా దినసరి కూలీలుగా మారిపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణం సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు భవన నిర్మాణదారుడైన బిల్డర్స్ ఇంటి ఓనర్స్ మధ్యలో మేస్త్రి అనే మధ్యవర్తి (దళారి) చేరడం వలన సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ నేరుగా ఓనర్‌తో గాని బిల్డర్‌తో గాని సంప్రదించే పరిస్థితి లేదన్నారు. తమ సెంట్రింగ్ రేట్లు తగ్గిపోవడానికి ప్రధాన కారణం తాపీ మేస్త్రీలని వారికి సంబంధం లేనటువంటి సెంట్రింగ్ పని కూడా వారి రేట్లతో కలుపుకొని మాట్లాడుకోవడం ఎంతవరకు సబమని వారు ప్రశ్నించారు. సొమ్ము సెంట్రింగ్ కాంట్రాక్టర్ ది లాభం తాపీ మేస్త్రి కి అనే చందంగా తమ పరిస్థితి దిగజారింది అన్నారు. తాపీ మేస్త్రి కి సంబంధమే లేనటువంటి సెంట్రింగ్ పనితో పాటు కలుపుకొని పని మాట్లాడుకోవడం తమలో పోటీతత్వం పెంపొందించి వారి రేట్లను దిగజాల దానికి కారణం అవుతున్నారన్నారు. బిల్డర్స్ నిర్మాణదారుల దగ్గర డబ్బులు తీసుకుని వాటిని వాడుకొని ఇవ్వలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తాపీ మేస్త్రీలు సహోదయంతో ఆలోచించి మా సెంట్రింగ్ పని మీ పనితో కలిపి మాట్లాడుకోవద్దని వారు విజ్ఞప్తి చేశారు. మేస్త్రీలు మాసము మాకే మీ సొమ్ము కూడా మాకే అనే విధంగా వారి ప్రవర్తన ఉందన్నారు. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి వర్కర్స్ కు భారీగా అడ్వాన్సులు చెల్లించి సెంట్రింగ్ పని చేస్తే లాభాలు రాకపోగా తీవ్రమైన నష్టాలు వస్తున్నాయన్నారు. నేరుగా ఓనర్ బిల్డర్ తో పని మాట్లాడుకుంటే లిఫ్టింగ్ చార్జెస్ 10 శాతం, వన్ సైడ్ ట్రాన్స్పోర్ట్, విద్యుత్ వైర్లు ఉంటే ఇంటి యజమాని బిల్డర్ బాధ్యులుగా ఉంటారు, మున్సిపల్ వారు సెంట్రింగ్ పూల కొట్టిన ఇంటి యజమాని బిల్డర్ బాధ్యులు, మన యొక్క మెటీరియల్ కు భద్రత ఉంటుంది, జవాబు దారి ఓనర్ బిల్డర్ ఉంటారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న బంద్ కు ప్రతి ఒక్కరు తమ మద్దతు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కుంట్లూరు చైర్మన్ కే ఆంజనేయులు, అధ్యక్షులు జి గణేష్, వైస్ ప్రెసిడెంట్ డి అశోక్, జనరల్ సెక్రెటరీ కే సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ జి కుమార్, ట్రెజరర్ ఎస్ వెంకటేష్, సిసిఎం ఎన్ బాలరాజ్, అడ్వైజర్ జి యాదయ్య, కే నరసింహ, ఆర్గనైజర్ బి రవి, ఆర్గనైజర్ సి సి ఎం ఎస్ ధనరాజ్, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన తాండూరు డిఎస్‌పి



**బషీరాబాద్ మే 20 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ బుధవారం తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ నేపథంలో రైల్వే గేట్ సమీపంలోని చెక్పోస్ట్ ను పరిశీలించి. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పలు రికార్డ్సలను పరిశీలించి మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలన్నీ వివరాలు కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలో గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు నూతనంగా మూడు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ విఠల్ తెలిపారు. గ్రామపంచాయతీలను సందర్శించి సర్పంచులు వార్డు సభ్యుల వివరాలను సేకరించాలని సూచించారు . విధులతోపాటు స్టేషన్ రికార్డ్సు కూడా సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అశోక్ రాఘవులు, నాగేందర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న నగర్ ప్రభుత్వ పాఠశాలకు నూతన రూపం

– సీఎస్ఆర్ నిధులతో పునర్నిర్మాణం చేపడతాం: ఎమ్మెల్యే శ్రీగణేష్




**సికింద్రాబాద్, మే 20 (ప్రజా జ్యోతి) :** నవ కంటోన్మెంట్ నిర్మాణంలో భాగంగా బాలంరాయి అన్న నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఇటీవల బస్తీ పర్యటనలో భాగంగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్, భవనం పైకప్పు పూర్తిగా దెబ్బతినడం, విద్యార్థులకు ఆట స్థలం లేకపోవడం గమనించి వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థను సంప్రదించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో సహకరించాలని కోరగా సంస్థ సానుకూలంగా స్పందించింది. బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్, మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాఠశాలను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి అందరి సూచనలు, సలహాలు స్వీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. పాఠశాల పునర్నిర్మాణానికి అవసరమైన అనుమతులను ప్రభుత్వం, కంటోన్మెంట్ బోర్డు ద్వారా త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చిన్నారులకు ఆధునిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భక్తుల చేయూత



**ఉప్పల్, మే 20, ప్రజా జ్యోతి :** ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ లో బాగాయత్తు నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయం నందు స్వామివారి అలంకరణ కోసం ఆలయం చుట్టూ షెడ్డు నిర్మాణం కోసం భక్తులు విరాళాలు ఇస్తున్నారు 15 వ తేదీన స్వామివారి వెండి వస్తువులతో అలంకరణ కోసం వెంకటరమణ తుంగ స్వామివారికి 51, 111 రూపాయలను విరాళంగా అందజేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులు లావణ్య సాయి సంతోష్ సచిన్ వారి తల్లి రాణి కి ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారి అనుగ్రహం వారిపై ఉండాలని ఆలయ కమిటీ ప్రార్థించారు, అలాగే స్వామి వారి ఆలయం చుట్టూ షెడ్డు నిర్మాణానికి మా ఊరి రాజకుమార్ మా ఊరి అనిత మా ఊరి అభిషేక్ లు కుటుంబము 51,111 రూపాయలను నగదు రూపేనా ఆలయ అర్చకులు రామకృష్ణ పంతులు రావు కు అందజేశారు వీరికి స్వామివారి ప్రసాదాలు తో పాటు ఆశీర్వాదం అందజేశారు వీరి కుటుంబాలు క్షేమంగా ఆయురారోగ్యాలతో స్వామివారి అనుగ్రహము వారిపై ఉండాలని ఆశీర్వదించారు ఆలయ షెడ్డు నిర్మాణ కోసం సహకరించిన సహకరిస్తున్న భక్తులకు ధన్యవాదాలు తెలియజేసిన ఆలయ కమిటీ ఇంచార్జ్ పూజల ప్రభాకర్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సహకరించాలని మనవి చేశారు.



## హెల్త్ సెంటర్‌లను పరిశీలించిన డీఎంహెచ్‌వో

కరీంనగర్ బ్యూరో,మే 20 (ప్రజాజ్యోతి )
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ బుధవారం పీఓఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియతో కలిసి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు.అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, హాజరు రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్, ఓపీ రిజిస్టర్, సిబ్బంది పనితీరు తదితర అంశాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.అనంతరం విద్యానగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను





సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలందరూ తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నివారణకు సహాయపడుతుందని తెలిపారు.
మహిళా సంఘ సభ్యులతో సమావేశమైన డీఎంహెచ్‌వో ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని సమయానికి వైద్య సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియా ఫాతిమా, డాక్టర్ సాహితీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు.

- పట్టణ పరిధిలోని కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ.
- మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు.

వేములవాడ,మే,20:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.



## పరిపూర్ణంగా మెడికల్ షాపుల బంద్

ఇల్లంతకుంట మే 20(ప్రజజ్యోతి)
ఆన్ లైన్ లో మెడికల్ షాప్ లకు సంబంధించిన మందులను, ఔషధాలను విక్రయించడానికి నిరసిస్తూ.. ఆల్ ఇండియా కెమిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటుగా, పలు గ్రామాలలో స్వచ్ఛందంగా మెడికల్ షాపులను మూసివేశారు. ఆల్ ఇండియా కెమిస్ట్ అసోసియేషన్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు సామ జలపతి రెడ్డి ఆధ్వర్యంలో, మెడికల్ షాప్ నిర్వాహకులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలపతి రెడ్డి మాట్లాడుతూ ఆన్ లైన్ అమ్మకాల్లో చాలా వరకు మోసాలు ఉన్నాయని. నాణ్యమైన మందులు విక్రయించకుండా, నకిలీ మందులు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. నిత్యం ప్రజలకు 24 గంటల సేవలు అందించే మెడికల్ షాప్ నిర్వాహకులపై, ఆన్ లైన్ కార్పొరేట్ వ్యవస్థ గుది బండను విధిస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. మొత్తం మండలంలో 28మెడికల్ షాపులు మూసివేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ నిర్వాహకులు కాసారపు హరీష్, ఏనుగు నవీన్, దుద్దెడ రాజు, భూంపెల్లి రవీందర్ రెడ్డి, రెడ్డి మహేందర్ రెడ్డి, దాసరి ప్రశాంత్, సామ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు అదనపు బస్సులు కేటాయించాలి

చొప్పదండి, మే 20(ప్రజాజ్యోతి):
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి త్రివేణి సంగమం వద్ద జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు అదనపు బస్సులు కేటాయించాలని చొప్పదండి మండల బిఆర్ఎస్ నాయకుడు కొక్కుల రామ్మోహన్ కరీంనగర్ ఆర్టీసీ2 డిపో మేనేజర్ శ్రీనివాస్ కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈనెల 21 నుండి జూన్ 1 వరకు పుష్కరాలు జరుగుతాయని, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం అదనపు బస్సులు కేటాయించి ఇబ్బందులు లేకుండా



# తరగతి గదులకు అతీతంగా విద్యాభ్యాసం

### భవిష్యత్‌కు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
### కరీంనగర్ సమ్మర్ క్యాంపులు విద్యలో వినూత్న ప్రయోగం

కరీంనగర్ బ్యూరో,మే 20( ప్రజాజ్యోతి )
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు విద్యారంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష చైర్‌పర్సన్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ క్యాంపులు కొనసాగుతున్నాయి.
15 రోజుల ప్రత్యేక సమ్మర్ క్యాంపులు
మే 15 నుంచి ప్రారంభమైన ఈ 15 రోజుల సమ్మర్ క్యాంపుల్లో ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ, టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నారు. జిల్లాలోని 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి.
విద్యా ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై 11కు పైగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.గ్రామీణ విద్యార్థుల్లో పెరుగుతున్న ఉత్సాహంవిద్యాశాఖ అధికారుల ప్రకారం, ఈ క్యాంపులు విద్యార్థులకు తరగతి గదులకు అతీతంగా సార్థకమైన అభ్యాస అనుభవాలను అందిస్తున్నాయి. సహపాఠ్య కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.
స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులకు మంచి స్పందన
పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నారు. శ్రీ హన్మంతరావు, శ్రీమతి భావని ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తరగతుల ద్వారా విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటున్నారు.తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తుంది. ఈ క్యాంపులు కేవలం కమ్యూనికేషన్ నైపుణ్యాలను మాత్రమే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి.
మండల విద్యాశాఖాధికారులు,స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలను క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రావు సమన్వయం చేస్తూ విద్యార్థుల పాల్గొనుటను పర్యవేక్షిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంపుతో పాటు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ సిద్ధతకు ఎంతో దోహదపడనున్నాయి.
తరగతి గదులకు అతీతంగా జరిగే విద్యాభ్యాసం అవసరం”
– డా. అశ్విని తానాజీ వాకడే, ఐఏఎస్
జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష ఎక్స్-ఆఫిషియో జిల్లా ప్రాజెక్టు అధికారి డా. అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, ఈ సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సృజనాత్మక మరియు నైపుణ్యాధారిత అభ్యాస అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు.







## కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తక్షణం తరలించాలి

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, మే20(ప్రజాజ్యోతి):
చొప్పదండి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు,ధాన్యం పేరుకుపోయి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకుభారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్, టౌన్ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇస్తున్న హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంలో రోజుకు కనీసం 3 శాతం కూడా తరలించడం లేదు. ఇదే పరిస్థితి ఉంటే మరో నెల రోజులైనా ధాన్యం తరలింపు పూర్తి కాదు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ నెల 25వ తేదీన నూతనవ్యవసాయ కార్తె (రోహిణి) వస్తున్నందున, ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు.జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్య దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు లారీలు పెట్టడానికి వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ సూచనలను మిల్లర్లు పాటించడం లేదు, సరికదా మిల్లర్ల సూచనలనే ప్రభుత్వమే పాటిస్తున్నట్టు కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు ఇవ్వకపోవడంతో దేశాయిపేటలో రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.
అకాల వర్షాలు పడితే ధాన్యం రంగు మారి అటు రైతులు, ఇటు ప్రభుత్వం ఇద్దరూ నష్టపోయే ప్రమాదం ఉందనీ, అయినా సరే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమని వాపోయారు.నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ లో కొంటుంటే జిల్లా కలెక్టర్ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో
బీజేపీ చొప్పదండి రూరల్ అధ్యక్షులు మొగిలి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కౌన్సిలర్ జిట్ట కుమార్, గొల్ల గట్టయ్య, సింగిరెడ్డి భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్, మాజీ ఉపసర్పంచ్లు విలసాగరం అంజయ్య,సంఘ నరేష్ ,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్, తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమరసింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్ ,ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు బైర మల్లేష్, , కాలోజీ వెంకటరమణ, చుక్క శ్రీకాంత్ , కొత్తూరి అశోక్ అర్దవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,మే,20:ప్రజాజ్యోతి.
వేములవాడ మండలం పట్టణం కొనయ్యపల్లి రైస్ మిల్లు వేము లవాడ రూరల్ మండలం మర్రి పల్లి లోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించిన విప్ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మిల్లర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేసిన విప్.. రైస్ మిల్లర్లు ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని,రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరిక వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం రైతులు ఎలాంటి ఆందోళన చెంద వద్దు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి రైతులకు అదనంగా లారీలు, వ్యాన్లు తెప్పిస్తున్నాం ధాన్యం తరలించడానికి రైతులు ట్రాక్టర్లుకూడావినియోగించుకుంటున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుంది ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం రైస్ మిల్లులలో ధాన్యం దిగుబడి చేసుకొని మిగతా దానికోసం గోదాములలోఏర్పాటుచేస్తున్నాం జిల్లా కేంద్రంలోని ఆపరాల్ పార్కు గోదాం లో దిగుమతికి ఏర్పాటు చేస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నారు



## సుల్తానాబాద్‌లో లారీకి అకస్మాత్తుగా మంటలు.. క్యాబిన్ దగ్ధం

సుల్తానాబాద్, మే 20: (ప్రజా జ్యోతి )
మండల కేంద్రంలోని రైస్ మిల్లుల సమీపంలో మట్టి లోడ్‌తో వెళ్తున్న ఓ లారీలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. కొదురుపాక నుంచి కట్నపల్లి వైపు వెళ్తున్న లారీ సుల్తానాబాద్ సమీపానికి చేరుకోగానే తీవ్ర ఎండల ప్రభావంతో ఇంజన్ అధిక వేడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు సమాచారం.
మంటలను గమనించిన డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమై వెంటనే లారీ నుంచి దూకి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో లారీ క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది.
సమీపంలోని రైస్ మిల్లుల కార్మికులు మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినప్పటికీ, ఎండ తీవ్రతతో అగ్నిజ్వాలలు ఎగిసిపడటంతో పరిస్థితి అదుపులోకి రావడం కష్టంగా మారింది. మంటల వేడి కారణంగా సహాయక చర్యల్లో పాల్గొన్న వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం రహదారిపై నిలిచిన లారీని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఎల్‌ఓసిమంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్‌ఆదిశ్రీనివాస్

వేములవాడ,మే,20:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణం లో సుభా ష్ నగర్ కు చెందిన గంగల ఎల్లయ్య అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మా ట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చ ర్యలు తీసుకోవడంతో పాటు ప్ర భుత్వం నుండి 2,00,000 రూ పాయల విలువ గల ఎల్ ఓ సీ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఆన్‌లైన్ మందుల అమ్మకాలపై నిరసన.. ముస్తాబాద్‌లో మెడికల్ షాపుల బంద్..

ముస్తాబాద్, మే 20 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను వ్యతిరేకిస్తూ మెడికల్ షాప్ యజమానులు బుధవారం ఒక్కరోజు స్వచ్ఛంద బంద్ నిర్వహించారు. ఆన్‌లైన్ ఫార్మసీల కారణంగా చిన్న మెడికల్ దుకాణాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపారులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే ఆన్‌లైన్ మందుల విక్రయాలపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ బంద్‌కు ముస్తాబాద్ పట్టణంలోని పలు మెడికల్ షాపుల యజమానులు మద్దతు తెలుపగా, ప్రజలకు కూడా తమ సమస్యను అర్థం చేసుకుని సహకరించాలని కోరారు.



## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం ఆపాలి - రైతులను దోచుకోవద్దు : సొల్ల క్రాంతి కుమార్

ముస్తాబాద్, మే 20 ( ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండల కేంద్రంలోని అన్ని ఐకేపీ మరియు సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు గోనె సంచుల కొరత, మరో వైపు హమాలీల కొరత, లారీల కొరత పేరుతో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. ఒక బస్తాకు 42.500 గ్రాముల ధాన్యం సేకరిస్తూ క్వింటాలుకు ఐదు కిలోల వరకు అధిక ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి దోచుకుంటున్నారని విమర్శించారు.
ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని మూడు నుంచి నాలుగు రోజుల పాటు రైస్ మిల్లుల్లో దిగుమతులు చేయకుండా నిలిపివేయడంతో 42 డిగ్రీల ఎండలో రైతులు రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



లిఫ్టింగ్ చేసిన ధాన్యం రైస్ మిల్లుల వద్ద తక్కువ బరువు వచ్చిందనే పేరుతో రైతుల వద్ద మరోసారి అధిక ధాన్యాన్ని కటింగ్ రూపంలో వసూలు చేయడం రైతు శ్రమను దోచుకోవడమేనని మండిపడ్డారు.
రైతుల పట్ల ప్రభుత్వం రాక్షసత్వంగా వ్యవహరిస్తోందని, ఈ పరిస్థితిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా రైతుల వద్ద ధాన్యం సేకరించి సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, సర్పంచ్‌లు మెంగని శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఉప సర్పంచ్‌లు కోలా కృష్ణ, గాడిచర్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మహేష్, కార్యదర్శి సర్దని నందం, వెంకన్న, మహేష్, కార్తీక్ రెడ్డి, వేణుగోపాల్, బెదురు ప్రశాంత్, రాయం రాజు, దీటి సత్తయ్య, వెంకట్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్,డీజిల్‌పై వ్యాట్ తగ్గించకపోవడం సిగ్గుచేటు

చొప్పదండి, మే 20 ( ప్రజాజ్యోతి):
కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచారని గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర లో మాత్రం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించకపోవడం సిగ్గుచేటని చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి వ్యాట్ తగ్గించి లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలపై ఉపశమనం కలిగిస్తుంటే, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజల రక్తాన్ని పిండుకోవడమే ధ్యేయంగా పెట్టుకుందని ఆరోపించారు. బడ్జెట్ సాకులు చెప్పడం మాని, తక్షణమే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడలరాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## టిఆర్ఎస్ పార్టీలోకి యువ
# నాయకుడు ప్రేమ్ కుమార్ చేరిక

– పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్



వైరా మే 20 ప్రజా జ్యోతి వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన యువ నాయకుడు పూర్ణ కంటి ప్రేమ్ కుమార్ బుధవారం తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జండా పండగ సందర్భంగా బుధవారం ఆ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ నాయకత్వంలో చేరారు. ప్రేమ్ కుమార్ గత మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు నుండి స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వలప తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే, ఆయన టిఆర్ఎస్ లో చేరడంతో ఇందిరమ్మ కాలనీ నుండి పెద్ద ఎత్తున యువకులు పార్టీలోకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. టిఆర్ఎస్ జండా పండగ సందర్భంగా ఇన్చార్జి జగదీష్ సుడిగాలి పర్యటన చేస్తున్నడంతో వైరా మండలంలో పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరడానికి ముందుకొస్తున్నారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు కూడా చేరటానికి సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, ఈనెల 20 నుండి జూన్ 20 వరకు నెల రోజులపాటు జరిగే తెలంగాణ రాష్ట్ర సేన జెండా పండుగ కార్యక్రమాలు పూర్తయ్యేసరికి వైరా నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ చేరికలతో నిండిపోతుందని అన్నారు.

## కార్మికుల సమస్యలు ఐఎన్టియుసితోనే పరిష్కారం: కోటి



సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి) సింగరేణి కార్మికుల సమస్య లు ఐ.ఎన్.టి.యు.సి తోనే సాధ్యం అని సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు తెలియజేశారు. సింగరేణి లో చాలా కాలంగా సిక్ లో ఉండి విధులకు హాజరు కానీ కార్మిక సోదరులకు,ప్రత్యేక కార్పొరేట్ మెడికల్ బోర్డు ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ డా. బి.జనక్ ప్రసాద్ కృషి పలితంగా వచ్చే శనివారం 32 మందికి కొత్తగూడెం కార్పొరేట్ ఆసుపత్రి లో మెడికల్ బోర్డు (ప్రత్యేక మెడికల్ బోర్డు)ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అని సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఒక ప్రకటన లో తెలిపారు. భవిష్యత్తులో కార్మికులు అందరూ ఐ.ఎన్.టి.యు.సి ని అందరించాలి అని కోరారు.జనక్ ప్రసాద్ నేత్రత్వం లో కార్మికుల అన్ని సమస్య లు పరిష్కారం అవుతాయి అని ఈ సందర్బంగా కార్మికులకు తెలిపారు.

# పాల్వంచలో ప్రజాధనం రోడ్డు పాలు

- డివైడర్ మొక్కల పేరిట లక్షల ప్రజాధనం వృథా
- నాటిన కొద్ది రోజులకే ఎండిపోయిన మొక్కలు
- లక్ష్మీదేవిపల్లి నుండి జగన్నాధపురం మార్గంలో అధికారుల పనితీరుపై విమర్శలు
- ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో పారదర్శకత కోరుతున్న స్థానికులు



పాల్వంచ, మే 20, ప్రజాజ్యోతి : ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూర్చాల్సింది పోయి, కేవలం ప్రదర్శనకే పరిమితమవుతున్నాయా..? అంటూ పలువురు ప్రశ్నిస్తునారు. లక్ష్మీదేవిపల్లి నుంచి జగన్నాధపురం వరకు రహదారి డివైడర్‌పై ఇటీవల నాటిన మొక్కల పరిస్థితిని పరిశీలిస్తే ఇదే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది. భారీ ఎండల మధ్య సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలు లేకుండా మొక్కలు నాటడంతో అవి కొద్ది రోజులకే ఎండిపోవడం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లక్షల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన ఈ కార్యక్రమం చివరకు వృథాగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**హడావుడిగా మొక్కలు నాటించారని ఆరోపిస్తున్న ప్రజలు**

స్థానికుల కథనం ప్రకారం, శ్రీరామనవమి ఉత్సవాల ముందు రహదారి అందంగా కనిపించాలనే ఉద్దేశంతో అధికారులు హడావుడిగా మొక్కలు నాటించినట్లు తెలుస్తోంది. అయితే మండుతున్న ఎండలు, నీటి కొరత, తగిన సంరక్షణ చర్యల లేమి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా చేపట్టిన ఈ కార్యక్రమం ఫలితంగా ఎక్కువ శాతం మొక్కలు నాటిన కొద్ది రోజులకే ఎండిపోయాయి. ప్రస్తుతం డివైడర్‌పై పచ్చదనం కనిపించాల్సిన చోట ఎండిపోయిన మొక్కలే దర్శనమివ్వడం పట్ల ప్రజలను తీవ్ర ఆగ్రహం వ్యక్తమౌతుంది.

**రక్షించే బాధ్యత ఎవరిది**

సాధారణంగా వర్షాకాలంలో చేపట్టాల్సిన మొక్కల పెంపక కార్యక్రమాన్ని తీవ్ర ఎండాకాలంలో నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "మొక్కలు నాటడం ఒక్కటే కాదు... వాటిని బ్రతికించడం కూడా అధికారుల బాధ్యతే" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటికి తగిన స్థాయిలో నీరు అందించకపోవడం, క్రమం తప్పకుండా పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు.

**ఒక్కో మొక్కకు రూ.150 నుంచి రూ.200 వరకు ఖర్చు**

స్థానికుల సమాచారం ప్రకారం, డివైడర్‌పై నాటిన ఒక్కో మొక్కకు రూ.150 నుంచి రూ.200 వరకు ఖర్చు చూపించినట్లు తెలుస్తోంది. అయితే మార్కెట్‌లో ఆ మొక్కల అసలు ధర అంత ఉందా..? లేక లెక్కల్లో మాత్రమే వ్యయం పెంచిచూపించారా..? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. మొక్కల కొనుగోలు, రవాణా, నాటడం, సంరక్షణ పేర్లతో భారీ మొత్తాలు చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**సంరక్షణ లేకనే ఎండిపోయిన మొక్కలు**

ఇక మొక్కలకు నిరంతరం నీళ్లు పోస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో మొక్కల వద్ద తేమ కూడా కనిపించకపోవడం గమనార్హం. సరైన సమయంలో తగిన మోతాదులో నీరు అందించి ఉంటే మొక్కలు ఇంత వేగంగా ఎండిపోయేవి కావని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కొందరు స్థానికులు స్వయంగా మొక్కలకు నీళ్లు పోయడానికి ప్రయత్నించిన సందర్భాలూ ఉన్నాయని సమాచారం. "ప్రజల డబ్బుతో మొక్కలు నాటి, తర్వాత వాటిని పట్టించుకోకపోవడం బాధాకరం" అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మొక్కలు నాటడం ఇదేం మొదటి సారి కాదు అంటున్న ప్రజలు**

గతంలో కూడా ఇదే డివైడర్‌పై పలుమార్లు మొక్కలు నాటిన ఘటనలు జరిగాయని, అయితే వాటి పరిస్థితి ఏమైందో ఇప్పటికీ స్పష్టత లేదని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొక్కలు నాటడం, కొన్ని రోజుల్లో అవి ఎండిపోవడం ఒక ఆనవాయితీగా మారిందని విమర్శిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు కేవలం ఫోటోలు, ప్రచారానికే పరిమితమవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మాకు ఏం సంబంధం లేదు**

మరోవైపు కొందరు గ్రామ సర్పంచులు కూడా ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. శ్రీరామనవమి ఉత్సవాల ముందు డివైడర్ పై నాటిన మొక్కల గురించి "మాకు సమాచారం ఇవ్వకుండా, మా అభిప్రాయం తీసుకోకుండా అధికారులు మొక్కలు నాటించారు" అని కొందరు వ్యాఖ్యానించినట్లు సమాచారం. దీనితో ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం లోపించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు కేవలం చూపుడుబొమ్మలుగా..**


లక్ష్మీదేవిపల్లి నుంచి బసవతారక కాలనీ, కేశవాపురం, పెద్దమ్మగుడి, జగన్నాధపురం వరకు ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఎండిపోయిన మొక్కలే దర్శనమిస్తున్నాయి. రహదారి అందంగా కనిపించాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం చివరకు విమర్శలకు దారితీసింది. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు కేవలం చూపుడుబొమ్మలుగా కాకుండా, దీర్ఘకాల ప్రయోజనం కలిగేలా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు వెంటనే స్పందించాలి**

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, మొక్కల కొనుగోలు నుంచి సంరక్షణ వరకు జరిగిన ఖర్చులపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృథా అయి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రజలు సూచిస్తున్నారు.

# సాయిబాబా తన రూపంలో మళ్ళీ పుట్టాడు అంటున్న మల్లికార్జున స్వామి







వైరా మే 20 ప్రజా జ్యోతి శిరిడి సాయిబాబా తన రూపంలో మళ్లీ ఉద్భవించారని శివపార్వతుల ఆజ్ఞలతో భూమి మీదకు వచ్చానని సాయి మఠాధిపతి శ్రీ మల్లికార్జున స్వామి అంటున్నారు. బుధవారం వైరాలో ఉన్న మల్లికార్జున స్వామి మఠాన్ని మీడియా పరిశీలించినప్పుడు స్వామి తనకున్న దివ్య అనుభవాలను మీడియాకు తెలిపారు. తాను సాక్షాత్తు శిరిడి సాయిబాబా స్వరూపాన్ని తనకు సృష్టిలో జరగబోయే పరిణామాలు మొత్తం తెలుసునని శివపార్వతుల అనుగ్రహంతో జరగబోయే విపత్తులు తెలుసుకొని లోక కల్యాణం కోసం శివయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించి జరగబోయే విపత్తులను నిర్మూలించి సమస్త ప్రాణకోటిని రక్షిస్తున్నానని వివరించారు. తాను ఏర్పాటు చేసిన మటమ్ గోపురాల మీదుగా శివపార్వతులు క్రాంతి రేఖలను వదిలారని అందుకు ఆధారాలు ఉన్నాయని మీడియాకు ఫోటోలు చూపించారు. తాను మరణిస్తే సాయి సన్నిధిలోనే తన కననమ్ జరగాలనే సంకల్పంతో మల్లికార్జున స్వామి బ్రతికుండగానే తన సమాధిని తానే నిర్మించుకున్నారు. పైతాన్ తుఫాన్ ఐదు రాష్ట్రాలను జలమయం చేయటానికి వచ్చిందని, దివ్యదృష్టితో విపత్తును పసిగట్టి తాను శివయ్యని పూజలతో మేల్కొల్పగా ఆయన మహిమతో తుఫాను వైజాగ్ ప్రాంతానికి పరిమితం చేసి ప్రాణనష్టన్ని తగ్గించారని చెప్పారు. కరోనా వినాశనాన్ని మూడోసారి అదుపు చేసింది తానేనని మల్లికార్జున స్వామి చెప్పారు. తన వద్దకు వచ్చే భక్తుల కష్టాలు తీరిపోతున్నాయని, క్లిష్టమైన రోగాలు తగ్గిపోతున్నాయని సాయి బాబా, శివపార్వతులను నమ్మిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగుతారని స్వామి వివరించారు. దుష్ట దోషాలు ఉన్నవారు తమ మఠం వద్ద శివపార్వతులను పూజిస్తే సర్వ దుష్టశక్తులు పారిపోతాయని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

- సమస్యలను ఇకనైనా పరిష్కరించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్
- రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు.జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా,సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు6 కేటాయించాలని ఆయన కోరారు.

## సత్తుపల్లి నుండి ఖమ్మం 3 స్టాప్స్ డీలక్స్ బస్సులు

– డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ





సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి) సత్తుపల్లి నుండి ఖమ్మం ప్రతిరోజు 3 స్టాప్స్ డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం నుండి 3 స్టాప్స్ డీలక్స్ సర్వీస్ ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. సత్తుపల్లి నుండి ఖమ్మం డీలక్స్ బస్సులకు వివిఎం బంజర, కల్లూరు, వైరా స్టాప్ లను మాత్రమే ఇవ్వడం జరిగినది అని డిపో మేనేజర్ తెలిపారు. దీనివలన సత్తుపల్లి నుండి ఖమ్మం ఖమ్మం నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులకు సమయం ఆదా అవుతుంది అని అన్నారు. త్రీ స్టాప్స్ డీలక్స్ బస్సుల సమయపాలన వివరాలు ఇలా సత్తుపల్లి నుండి ఖమ్మం 7.00, 7.30, 8.00, 11.45, 12.15, 13.00, 16.30, 17.00, 1740 గంటలకు సత్తుపల్లిలో బయలుదేరుతాయి అని ఖమ్మం నుండి సత్తుపల్లి 9.20, 9.45, 10.15, 14.15, 14.50, 15.30, 18.40, 19.15, 20.00 గంటలకు ఖమ్మం నుండి డీలక్స్ బస్సులు బయలుదేరుతాయి అని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని డిపో మేనేజర్ కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కంటి పరీక్షా శిబిరం



సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శరత్ ఐమాక్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో వైద్య సిబ్బంది విక్రం సింగ్, అనిల్, లెనిన్ ఈ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి నేత్ర శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బూరుగు దాసు,సాంబశివరెడ్డి,సందరరావు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను
# తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



భద్రాచలం టౌన్ , మే 20 , ప్రజాజ్యోతి గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరల పెంపుకు హద్దు లేకుండా పోయిందని, దీంతో దేశంలో సగటు మనిషి నిత్యవసర సరుకులు కొనలేకపోతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి విమర్శించారు. పెరిగిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం పెట్రో ఉత్పత్తుల ధరలను వరుసగా పెంచుతుండటం పట్ల రూపాయి విలువ పోడిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ఇరాన్‌తో యుద్ధం నేపధ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితులు దిగజారుతుండంతో ఆ ప్రభావం మనం డాలర్ల రూపంలో కొనుగోలు చేసే బంగారం, వెండి ధరలు పెరుగుతుండటంతో రూపాయి విలువ వందేళ్ల కనిష్టస్థాయికి పడిపోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైందన్నారు. ప్రజలు ఇప్పటికైనా బిజెపి దొంగ నీతి అర్థం చేసుకోవాలని కోరారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధరలు పెరగడంతో హోటల్లో అల్పాహారాలు భోజనం ధరలు అమాంతం పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, 20వ వార్డు నెంబర్ అనసూయ, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు
# అభిషేకం, నిత్యకల్యాణం



భద్రాచలం టౌన్, మే 20 ప్రజాజ్యోతి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం స్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యహావచననం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# ధాన్యం తరలింపులో తీవ్ర సంక్షోభం

## లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం

అందోలు, మే20, (ప్రజాజ్యోతి): అందోలు ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం భారీగా పేరుకుపోతుండగా, వాటిని గోదాములకు తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజులు గడుస్తున్నా ధాన్యం తరలింపు జరగకపోవడంతో మండుతున్న ఎండలు, అకాల వర్షాల భయంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే పంటకు కాపలా కాస్తున్నారు. కొన్ని చోట్ల టార్పాలిన్లు కూడా లేకపోవడంతో ధాన్యం నాణ్యత దెబ్బతింటుందేమోనని భయపడుతున్నారు.



**లారీల కోసం హైవేపై రైతుల నిరీక్షణ :**

ధాన్యం మిల్లులకు తరలించేందుకు రవాణా





సదుపాయం కల్పించడంలో యంత్రాంగం విఫలమైందని రైతులు ఆరోపిస్తున్నారు. లారీలు అందుబాటులో లేకపోవడంతో అందోలు రైతులు మామిడిపల్లి వద్ద జాతీయ రహదారి-65పై పడిగాపులు కాస్తున్నారు. ఆర్టీవో అధికారుల సహకారంతో హైవేపై వెళ్లే లారీలను ఆపి ధాన్యం రవాణాకు వినియోగించే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ సరిపడా లారీలు రాకపోవడంతో మూడు రోజులుగా ఎదురుచూస్తున్నా ప్రయోజనం లేకపోయిందని రైతులు వాపోతున్నారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం :**

అప్పులు చేసి, అధిక పెట్టుబడులతో పంట సాగు చేసిన తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పంట పండించడం ఒక యుద్ధంలా మారింది. కోత కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ఇప్పుడు లారీలు లేవంటున్నారు. వర్షం పడితే మొత్తం ధాన్యం పాడైపోతుంది" అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే సమస్య ఎదురవుతోందని, ముందస్తుగా లారీలు, గోదాములు, నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులు మద్దతు ధరను వినియోగించుకోవాలి ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి

రాయికోడ్, మే 20(ప్రజాజ్యోతి): మోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి లోని చెల్మెడ కలాన్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ.. ప్రభుత్వం జొన్నలకు ప్రతి క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు అవసరమైన పత్రాలతో కేంద్రానికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గయ్య, గ్రామ సర్పంచ్ రాధాభాయ్ జోషి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ కార్యదర్శులు శివారెడ్డి, వినోద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

మొదటిపేజీ తరువాయి..

కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది. 2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రిక్తతల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తం కావాలి

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకువైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయంఅందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి..

ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ÷ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

## వికారాబాద్‌లో విషాదం

వికారాబాద్ ప్రతినిధి, మే20( ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా ఆలంపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన డాకి వెంకటేశం (33), వృత్తి వ్యవసాయం, అప్పుల బాధను భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



పోలీసుల వివరాల ప్రకారం.. మే 19, 2026 సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ వెంకటేశం ఇంటి ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. మేస్త్రి పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి నారాయణ, తల్లి, భార్య కలిసి ఇంట్లోకి వెళ్లి చూడగా వెంకటేశం ఉరేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలకు విజ్ఞప్తి: ఈ ఘటన నేపథ్యంలో వికారాబాద్ సీఐ రఘు కుమార్ మాట్లాడుతూ "ప్రపంచంలో ఎవరికి లేని సమస్యలు మనకు రావు. జీవితంలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిష్కార మార్గాలు వెతకాలి. ఎవరూ ఆత్మహత్యలు చేసుకునే నిర్ణయానికి రావద్దు" అని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పేదవారికి అధిక వడ్డీతో డబ్బులు ఇచ్చి ఒత్తిడి చేసి ఆత్మహత్యలకు ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.









# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

మొదటిపేజీ తరువాయి..

విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ..



2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు.

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967